

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త


తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 266 శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

నవంబర్‌లో విశాఖ సదస్సు



- దేశ, విదేశాల్లో ఏపీ ప్రభుత్వ రోడ్‌షోలు.. సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం
- విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సు-2026పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సదస్సుకు ముందు 5 ప్రాంతాల్లో రీజనల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని ఆదేశం
- ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యతనిస్తూ 30 నియోజకవర్గాల్లో పార్కులకు శంకుస్థాపన
- పాత ఎంవోయూలను వేగంగా కార్యరూపం దాల్చాలని అధికారులకు సీఎం నిర్దేశం

అమరావతి

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా, పారిశ్రామికవేత్తల్లో నూతనోత్సాహం నింపేలా విశాఖపట్నంలో నిర్వహించనున్న 'సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి చాటిచెప్పేలా ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ సదస్సు సన్నాహకాలపై గురువారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సదస్సుకు ముందు రాష్ట్రంలోని- మిగతా3లో



ఎంత అధికారం వచ్చినప్పటికీ సేవా మార్గాన్ని వీడం

- సేవా సంకల్ప్ యాత్రలో పాల్గొన్న వారితో సంభాషించిన ప్రదాని మోదీ
- సేవనే తమ పాలన, విలువలకు కేంద్రబిందువన్న ప్రధాని
- ప్రజలకు సేవ చేయడమే తమ ప్రాథమిక లక్ష్యంగా ఉండాలి
- ప్రజలకు సేవ చేస్తే, ఆ సేవ సందేశంగా మారుతుంది

2

ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు



- పొంగిపొర్లిన వాగులు, వంకలు
- స్తంభించిన రాకపోకలు
- ఉత్తరాంధ్రను భారీ వర్షాలు ముంచెత్తాయి
- ఎడతెరిపిలేని వానలతో జనజీవనం స్తంభించింది
- వాగులు, గెడ్డలు పొంగిపొర్లడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచాయి.
- ఉత్తరాంధ్రలో భారీ వర్షాలకు స్తంభించిన జనజీవనం

అమరావతి

తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్త రాంధ్రను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడత ెరిపిలేని వానలతో జనజీవనం స్తం భించిం ది. వాగులు, గెడ్డలు పొంగిపొ ర్లడంతో గ్రా మాలకు రాకపోకలు నిలిచా యి. విద్యుత్ స్తంభాలు, వృక్షాలు రహదా రులపై కూలడంతో అటు విద్యుత్ సరఫ రాకు, రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డా యి. ఏజెన్సీలోని గ్రామాలను - మిగతా3లో

హైదరాబాద్ నుంచి నందిగామ వరకే

- 6 వరుసలుగా హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే
- విస్తరణలో కీలక ముందడుగు
- హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే విస్తరణకు ఎన్‌హెచ్ఏఐ టెండర్ నోటిఫికేషన్‌ను జారీ
- హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) 4 నుంచి 6 వరుసలుగా విస్తరించనున్నారు



హైదరాబాద్/విజయవాడ

హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం నేషనల్ హైవే (ఎన్‌హెచ్-65) 4 నుంచి ఆరు వరుసలుగా విస్తరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇందులో భాగంగానే హైదరాబాద్ నుంచి నందిగామ వరకు, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు రెండు ప్యాకేజీలుగా బిడ్‌లను ఆహ్వానిస్తూ ఎన్‌హెచ్ఏఐ బుధవారం టెండర్ నోటిఫికేషన్?ను జారీ చేసింది. అయితే ఈ పనులకు సెంట్రల్ ఎకనమిక్ ఎఫైర్స్ కేబినెట్ కమిటీ ఆమోదం లభించాల్సి ఉంది. - మిగతా3లో

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమైన విపక్షాలు



- పార్లమెంటులో తీర్మానం పెట్టేందుకు సన్నాహాలు!
- పార్లమెంటులో తీర్మానం తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం
- ఎన్నికల కమిషన్‌లో భిన్నాభిప్రాయాల అంశం తెరపైకి రాగా విపక్షాల నిర్ణయం!

2



మోదీ, అమిత్ షా, సీఈసీ దేశ ద్రోహులు

- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అంశంపై ప్రెస్‌మీట్ నిర్వహించిన రాహుల్‌గాం
- సీఈసీ చేసిన పని భారత దేశానికి వ్యతిరేకమైన చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్ అగ్రనేత
- రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ ఆయన్ను వారు కాపాడుతున్నారు

2

కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై పెరుగుతున్న ఒత్తిడి
- ఈసీలో విభేదాల వ్యవహారంతో రాజకీయ దుమారం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు సీజేపీ 48 గంటల గడువు
- రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరిక
- రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమా
- ఇప్పటికే విపక్షాల విమర్శల నేపథ్యంలో పెరిగిన ప్రాధాన్యం



2

గుజరాత్‌తో ఏపీ భాగస్వామ్యం

- గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో నారా లోకేశ్ భేటీ..
- రెండు రాష్ట్రాల మధ్య 'కోస్ట్ టు కోస్ట్' కారిడార్
- ఏపీ, గుజరాత్ మధ్య 'కోస్ట్ టు కోస్ట్' వాణిజ్య కారిడార్ ఏర్పాటుపై చర్చ
- గిఫ్ట్ సిటీ తరహాలో వైజాగ్, అమరావతిలో బిజినెస్ డిస్ట్రిక్టుల అభివృద్ధికి సహకారం కోరిన లోకేశ్



అమరావతి

ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రెండు తీరప్రాంత రాష్ట్రాల పరస్పర సహకారంతో దేశాభివృద్ధికి దోహదపడే పలు కీలక ప్రతిపాదనలను ఆయన ముఖ్యమంత్రి ముందుంచారు. ముఖ్యంగా, గుజరాత్ పశ్చిమ తీరాన్ని, ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని కలుపుతూ 'కోస్ట్ టు కోస్ట్' వాణిజ్య కారిడార్ ఏర్పాటు ఆవశ్యకతను లోకేశ్ నొక్కిచెప్పారు. ఈ భేటీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక ప్రగతిలో కీలకమైన తీరప్రాంత రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, గుజరాత్ - మిగతా3లో



బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు

- తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్..
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్
- ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు

ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్

- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకంఃః

2

వర్షపు నీరు వృథా కానీయొద్దు

- ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి
- వర్షాలు, నీటి ప్రవాహాలపై ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- కృష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు పరిధిలో ఉన్న వివిధ నీటి వనరుల్ని కూడా నింపాలని స్పష్టం



అమరావతి

వర్షాల కారణంగా వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్ని నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కృష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు పరిధిలో ఉన్న వివిధ నీటి వనరుల్ని కూడా నింపాలని స్పష్టం చేశారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ కేంద్రం లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏఐ ఆధారిత సాంకేతికత వినియోగం, డేటా అనలిటిక్స్, ఎల్‌ని నో ప్రభావాన్ని ఎదుర్కొనే వ్యూహాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్ష ప్రభావంపై సీఎం చర్చించారు. తీవ్ర - మిగతా3లో

ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

వరద చుట్టుముట్టింది. కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. అనేక చోట్ల వందల ఎకరాల్లో పంట నీటమునిగింది.

2-3 రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు

తీవ్ర వాయుగుండం ప్రభావంతో విశాఖలో 2-3 రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురిశాయి. వానలతో విశాఖలోని కొండవాలు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధురవాడ ప్రాంతంలోని కార్పెంటర్ కాలనీలో ప్రహరీ కూలిపోయింది. పీఎం పాలెంలోని అపార్ట్‌మెంట్ రక్షణగోడ కూలింది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిస్థితిని పర్యవేక్షించారు. గాజువాక నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. నీటమునిగిన హరిజన జగ్గయ్యపాలెం గ్రామాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సందర్శించారు. విశాఖ హనుమంతవాక కొండవాలు ప్రాంతంలో రక్షణగోడ కూలి నివాస గృహంపై పడింది. 3 కుటుంబాలు నివసిస్తున్న ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. భారీ వర్షాలకు ఆరిలోవ రైతుబజార్ నీటమునిగింది.

నిండుకుండలా గంభీరం రిజర్వాయర్

విశాఖ దాహార్తి తీర్చే గంభీరం రిజర్వాయర్ భారీ వర్షాలకు నిండుకుండలా మారింది. 300 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. అనకాపల్లి జిల్లా ఎస్?. రాయవరం మండలంలో వరాహ నది జలకళ సంతరించుకుంది. దార్లపూడి సమీపంలో వరాహ నదిపై నిర్మించిన పోలవరం అక్విడక్టు కింద నుంచి నీరు వేగంగా దూసుకెళ్తోంది. పెనుగొల్లు వద్ద గ్రోయిన్ల మీదుగా పరుగులు తీస్తున్న నీరు జలపాతాన్ని తలపిస్తోంది. నిన్నటి దాకా చుక్క నీరు లేని నది నిండుగా పరుగులు తీస్తుండటంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

స్తంభించిన జనజీవనం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. కొయ్యూరు మండలంలో జాతీయరహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. అటుగా వెళ్లే వాహనాలు నిలిచిపోవడంతో పెను నష్టం తప్పింది. పాడేరు ఘాట్‌లో కొండచరియలు విరిగిపడగా హుటాహుటిన తొలగించారు. పాడేరు- జి.మాడుగుల మధ్య జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణానికి ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయింది. జీకే వీధి మండలం పీకే గూడెంలో ఇళ్లలోకి వాన నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు.

చాపరాతిపాలెం-పెదవలస మధ్య జాతీయరహదారిపై చెట్టు విరిగి పడింది. బత్తనూరులో వాగు దాటుతూ ఇద్దరు యువకులు కొట్టుకుపోగా చెట్టు సాయంతో ఒడ్డుకు చేరుకున్నారు. పాడేరు వంతాడపల్లి చెక్‌పోస్టు సమీపంలో కల్వర్టు రిటైనింగ్ వాల్ కూలిపోయింది. చింతపల్లి మండలం దిగజనబ గ్రామంలో వరి పంటను వరద ముంచేసింది. పాడేరు మండలంలో రాయగడ కొత్త వంతెన అప్రోచ్ సైడ్ రోడ్డు 10 అడుగుల మేర కుంగింది.

వాగుల ఉద్ధృతి

పోలవరం జిల్లా రంపచోడవరం మన్యంలో వర్షాలకు కొండవాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. వాగుల ఉద్ధృతితో రాకపోకలు స్తంభించాయి. వర్షాలు, గాలుల ధాటికి రహదారులపై విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడ్డాయి.



భూపతిపాలెం జలాశయం గేట్లు ఎత్తి సీతపల్లివాగులోకి నీరు వదలగా వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది.

నాగావళి ఉగ్రరూపం

తీవ్ర వాయుగుండం తీరం దాటడంతో ఉమ్మడి విజయనగరం జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. సంతకవిటి మండలం రంగరాయపురం ఆనకట్ట వద్ద నాగావళి ఉగ్రరూపం దాల్చింది. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. భారీ వర్షాలతో బొబ్బిలిలో పలు ప్రాంతాలు నీటమునిగాయి. బొబ్బిలి నుంచి మల్లపేటకు వెళ్లే రహదారి జలమయమైంది. రైల్వే అండర్ బ్రిడ్జిలోకి వరద చేరి రాకపోకలు నిలిచాయి. టీబీఆర్? థియేటర్ వద్ద వరద ధాటికి రాకపోకలు నిలిపేశారు. వేగావతి నదికి వరద రావడంతో బొబ్బిలిలో తాగునీటి సరఫరా ఆపేశారు. గోపినాయుడు చెరువు పొంగి రాజాం పరిధి సారథి గ్రామాన్ని ముంచెత్తింది. సంతకవిటి, రేగిడి, రాజాం మండలాల్లో వరి పొలాలు నీటమునిగాయి.

నాగావళి నదిలో పెరిగిన నీటి ప్రవాహం

పార్వతీపురం మన్యం జిల్లాపై భారీ వర్షాలు పెను ప్రభావం చూపాయి. పార్వతీపురం వద్ద వరహాలు గెడ్డ ప్రవాహం పెరగడంతో కాలనీలు నీట మునిగాయి. బైపాస్ కాలనీలోని గణేష్‌నగర్‌లో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు. రహదారులు పూర్తిగా మునిగిపోయాయి. కూటమి నేతలు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. ఎస్సీ హాస్టల్ నీటమునిగింది. రెవెన్యూ అధికారులు విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. పాలకొండ ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలింది. నాగావళి నదిలో నీటి ప్రవాహం పెరిగింది. పాలకొండ మండలంలో వరి పొలాలు నీటమునిగాయి. బలిజపేట మండలం పెదపిండి గ్రామంలో మురుగునీరు ఇళ్లలోకి చేరి స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వీరఘట్టం మండలంలో ఈదురుగాలులకు స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

నేలకొరిగిన భారీ వృక్షాలు

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస, పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి మండలాల్లో వాగులు పొంగాయి. పలు చోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఈసర్లపేట వద్ద భారీ వృక్షం నేలకొరిగింది. సుమారు 350 ఎకరాల్లో పంటపొలాలు ముంపునకు గురయ్యాయి. పాతపట్నం నియోజకవర్గంలో పలుచోట్ల రహదారులపై పెద్దఎత్తున వాన నీరు నిలిచి వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కొత్తూరు మండలం వాసప వద్ద రహదారిపై భారీ వృక్షం కూలింది. టెక్కలిలో వంశధార ఎడమ ప్రధాన కాలువ పొంగి గట్టుపై నుంచి పొలాల మీదుగా ప్రవహిస్తోంది. టెక్కలి-మెళియాపుట్టి మార్గంలోని ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. కాలువ గట్లకు గండ్లు పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టెక్కలి తహసిల్దార్ కార్యాలయ ఆవరణం వాననీటితో చెరువులా మారింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోకి నీరు చేరి ఇబ్బందులు ఎదురయ్యాయి.

వంద ఎకరాల్లో నేలకొరిగిన అరటి చెట్లు

బూర్జ మండలం లక్ష్మీపురం జల దిగ్బంధమైంది. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో బహుదా నదితో పాటు గెడ్డలు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈనెసుపేటలో వరదతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పరిసరాల్లోని పంటలు నీటమునిగాయి. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆయా ప్రాంతాలకు వెళ్లి.. ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈదురుగాలులతో నరసన్నపేట, పోరాకి మండలాల్లోని పలు గ్రామాల్లో వంద ఎకరాల్లో అరటి చెట్లు నేలకొరిగాయి. నరసన్నపేట సబ్‌డివిజన్ పరిధిలో 50 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. జాతీయ రహదారిపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లావేరు మండలంలో పెద్ద గెడ్డ ఉద్ధృతికి 50 గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. గెడ్డలో ఎవరూ దిగకుండా రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు.

వర్షపు నీరు వృథా కానీయొద్దు

-మొదటిపేజీ తరువాయి

వాయుగుండం కారణంగా రాష్ట్రంలో గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూగర్భజలాలు కొంత మేర పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రకాశం బ్యారేజి సహా మున్నేరు సహా ఇతర క్యాచ్ మెంట్ ఏరియా నుంచి 11 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని అన్నారు. ప్రాజెక్టుల దిగువన ఉన్న అన్ని నీటి వనరుల్లో వర్షపు నీటిని నిల్వ చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. అవసరమైన చోట మోటార్లను వాడి నీటిని లిఫ్ట్ చేయాలని స్పష్టం చేశారు. గోదావరి నుంచి వస్తున్న ప్రవాహాల ద్వారా 24 టీఎంసీల నీటిని ఏలేరు రిజర్వాయర్ నింపాలని స్పష్టం చేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ నీటి వనరుల్లోకి నీటిని పంపాలన్నారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో వర్షాలు అధికంగా నమోదు అయ్యాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, కాకినాడ, ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ సహా వివిధ జిల్లాల్లో తీవ్ర వర్ష ప్రభావం కనిపించిందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న వర్షాలు, గాలుల తీవ్రత, నదులు--వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాలు, రిజర్వాయర్లలోకి చేరుతున్న వరద నీరు, రాబోయే రోజుల్లో అంచనా వేసిన వర్షపాతంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. తాజా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల ప్రభావంతో గోదావరి బేసిన్‌లోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, ఎగ్రకాల్వ, పంపా, మేఘాద్రిగడ్డ తదితర రిజర్వాయర్లకు భారీగా వరద నీరు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఏలేరు రిజర్వాయర్‌కు 21,200--26,500 క్యూసెక్కుల మేర, తాండవకు 6,000--7,500 క్యూసెక్కులు, మేఘాద్రిగడ్డకు 2,400--3,000 క్యూసెక్కులు, పంపాకు 3,100--3,875 క్యూసెక్కులు వరకు ఇన్‌ఫ్లో వస్తుందని అంచనా వేస్తున్నారు. ఉత్తర కోస్తా రిజర్వాయర్లకు కూడా రాబోయే రోజుల్లో ఇన్‌ఫ్లో గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. నాగావళి--వంశధార బేసిన్లలో వర్షాల ప్రభావంతో ప్రవాహాలు పెరగనున్నాయని వివరించారు. గొట్టా బ్యారేజీకి సెప్టెంబర్ 25 ఉదయం నాటికి వార్నింగ్ లెవల్--1 చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రాచలం వద్ద సెప్టెంబర్ 26 మధ్యాహ్నానికి వార్నింగ్ లెవల్--1, అదే రోజు రాత్రికి వార్నింగ్ లెవల్--2 దాటే అవకాశం ఉందని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సెప్టెంబర్ 27 ఉదయం వార్నింగ్ లెవల్--1, సాయంత్రం వార్నింగ్ లెవల్--2 దాటే అవకాశం ఉందని అంచనా వేశారు. శబరి నదిపై కుంటా వద్ద సెప్టెంబర్ 26 ఉదయానికి వార్నింగ్ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

నవంబర్‌లో విశాఖ సదస్సు..

-మొదటిపేజీ తరువాయి

ఐదు కీలక ప్రాంతాల్లో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి, స్థానిక ప్రత్యేకతలకు అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని దిశానిర్దేశం చేశారు. ఈసారి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందులో భాగంగా, భాగస్వామ్య సదస్సుకు ముందే రాష్ట్రంలోని 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపనలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రీజినల్ కాన్ఫరెన్స్‌లో 'ఎంఎస్ఎంఈ షోకేస్' ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులను ప్రదర్శించాలని, స్టార్టప్‌లకు పెట్టుబడులు సమకూర్చేందుకు 'షార్క్ ట్యాంక్' తరహా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలని వినూత్న సూచన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఈ ప్రాంతీయ సదస్సులకు అనుసంధానించాలని చెప్పారు. విద్యార్థి దశ నుంచే పారిశ్రామిక స్ఫూర్తిని నింపేందుకు 7వ తరగతి నుంచే పాఠ్యాంశాల్లో ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను చేర్చాలని, 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో నిర్వహించాలని ఆదేశించారు.

పాత ఒప్పందాల వేగవంతంపై దృష్టి

సమీక్ష సందర్భంగా, గతంలో కుదిరిన ఒప్పందాలను (ఎంవోయూ) వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడంపై సీఎం ప్రధానంగా దృష్టి సారించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ. 22.57 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టులకు ఎంవోయూలు కుదిరాయని అధికారులు వివరించారు. వీటిలో రూ. 16.6 లక్షల కోట్ల విలువైన 473 ప్రాజెక్టులు కన్‌స్ట్రక్షన్ అయ్యాయని, 247 ప్రాజెక్టుల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని (గ్రౌండింగ్) తెలిపారు. అక్టోబర్ చివరి నాటికి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనల్లో 80 శాతం కన్‌స్ట్రక్షన్ చేయాలని, కన్‌స్ట్రక్షన్ అయిన వాటిలో 75 శాతం ప్రాజెక్టుల పనులు ప్రారంభించేలా పనిచేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

రీజినల్ కాన్ఫరెన్స్‌ల షెడ్యూల్ ఖరారు

రాష్ట్రంలోని ఐదు నగరాల్లో అక్టోబర్ 7 నుంచి 26 వరకు రీజినల్ కాన్ఫరెన్సులు జరగనున్నాయి.

అక్టోబర్ 7 (విశాఖపట్నం): ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ, ఫార్మా, మెడ్‌టెక్.
అక్టోబర్ 12 (కాకినాడ): మారిటైమ్, షిప్ బిల్డింగ్, గ్రీన్ హైడ్రోజన్, ఆక్వా ఎగుమతులు.
అక్టోబర్ 16 (గుంటూరు): గవర్నెన్స్, రాజధాని నిర్మాణం, క్వాంటం వ్యాలీ, అర్బన్ ఇన్‌ఫ్రా.
అక్టోబర్ 23 (అనంతపురం): ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమోటివ్, పునరుత్పాదక ఇంధనం.
అక్టోబర్ 26 (తిరుపతి): టూరిజం, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, స్పేస్ టెక్నాలజీ.
ఈ ప్రాంతీయ సదస్సుల్లోనే చాలా వరకు ఎంవోయూలు పూర్తవుతాయని, ప్రధాన సదస్సులో మాత్రం కీలక ప్రాజెక్టులు, ఉన్నత స్థాయి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రపంచవ్యాప్తంగా ప్రచారం.. భారీగా రోడ్‌షోలు

'ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్, థాట్ లీడర్‌షిప్' అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సుకు అంతర్జాతీయంగా ప్రచారం కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. దేశీయంగా చెన్నై, బెంగళూరులో రోడ్‌షోలు పూర్తి కాగా, త్వరలో అహ్మదాబాద్, హైదరాబాద్, ముంబైలో నిర్వహించనున్నారు. సింగపూర్, దక్షిణ కొరియా, తైవాన్‌లలో అంతర్జాతీయ రోడ్‌షోలు పూర్తయ్యాయి. స్వీడన్, జపాన్, చైనాలోనూ త్వరలో జరగనున్నాయి. ఈ సదస్సుకు 11 మంది అంతర్జాతీయ మంత్రులు, 21 దేశాల ప్రతినిధులు ఇప్పటికే తమ షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. అక్టోబర్ 8న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. మరోవైపు, కాపులుప్పాడలో నిర్మించే కన్వెన్షన్ సెంటర్‌ను బహుళ ప్రయోజనాలకు అనువుగా తీర్చిదిద్దాలని, రాజమండ్రిలోని సెంటర్‌ను గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు.

హైదరాబాద్ నుంచి నందిగామ వరకే

-మొదటిపేజీ తరువాయి

త్వరలోనే కమిటీ ముందుకు ఈ ప్రాజెక్టు ఫైల్ వెళ్లనుందని ఎన్‌హెచ్ఏఐ వర్గాలు వెల్లడించాయి. అనుమతులు వచ్చేంత లోపు, టెండర్ల ప్రక్రియను ఆరంభించినట్లు తెలిపాయి.

హైదరాబాద్ నుంచి నందిగామ వరకే

హైదరాబాద్ శివారు ప్రాంతమైన మల్కాపూర్ నుంచి నందిగామ వరకు 181.300 కిలోమీటర్లు ఆరు వరుసలుగా విస్తరణ, ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని ఒక ప్యాకేజీగా చేపట్టారు. వీటి సివిల్ పనుల కోసం రూ.6,792.52 కోట్ల అంచనాతో టెండర్లు ఆహ్వానించారు. నిర్మించు(బిల్ట్), నిర్వహించు(ఆపరేట్), బదలాయించు(ట్రాన్స్?ఫర్)(బీవోటీ) విధానంలో ఈ పనులను చేపట్టనున్నారు. నవంబరు 23వ తేదీ వరకు బిడ్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. నవంబరు 25న బిడ్లను తెరవనున్నారు. ఈ ప్యాకేజీలో మల్కాపూర్ నుంచి చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, సూర్యాపేట, నకిరేకల్, నవాబుపేట, కోదాడ, నందిగామ వరకు రహదారి విస్తరణ పనులు జరుగనున్నాయి. ఇందులో 60 వాహనాల అండర్‌పాస్‌లు (వీయూపీలు), జంతువులు రోడ్డు దాటడానికి వీలుగా మరో 10 అండర్‌పాస్‌ల నిర్మించనున్నారు.

నందిగామ ప్రాంతం నుంచి విజయవాడ గొల్లపూడి వద్ద విజయవాడ బైపాస్ వరకు రహదారి విస్తరణకు సంబంధించి ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించలేదు. ఈ ప్యాకేజీలో హైవే నిర్వహణ బాధ్యతలను చూస్తున్న గుత్తేదారు సంస్థకు 2031 వరకు గడువు ఉంది. ఆ సంస్థతో ఎన్?హెచ్?ఏఐ చర్చలు జరిపిన అనంతరం, దీనిపై నిర్ణయం తీసుకొని ముమ్ముందు టెండర్లను ఆహ్వానించనున్నట్లుగా సమాచారం.

హ్యామ్ కింద విజయవాడ-మచిలీపట్నం మధ్య విస్తరణ

మరో ప్యాకేజీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగర



పరిధిలో కానూరు వద్ద సిద్ధార్థ కళాశాల నుంచి మచిలీపట్నం వరకు హైవేను విస్తరించనున్నారని సమాచారం. కానూరు సిద్ధార్థ కళాశాల నుంచి కంకిపాడు దాటిన తర్వాత దావులూరు టోల్‌ప్లాజా సమీపంలో అమరావతి ఓఆర్ఆర్ మలుపుతిరిగే చోటువరకు 14 కిలోమీటర్ల మేర ప్రస్తుతమున్న నాలుగు వరుసల హైవేకి ఇరువైపులా సర్వీస్ రోడ్లను నిర్మించనున్నారు. ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్?ఆర్) క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మచిలీపట్నం వరకు 45.695 కిలోమీటర్ల మేర ఆరు వరుసలగా విస్తరిస్తారు. దీనిని హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) కింద నిర్మిస్తున్నారు.

భూసేకరణకు నోటిఫికేషన్

హైదరాబాద్-నందిగామ మధ్య విస్తరణకు అవసరమైన భూసేకరణకు ఎన్‌హెచ్ఏఐ నోటిఫికేషన్?ను జారీచేసింది. చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల పరిధిలో కేవలం 6.32 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉంది.

గుజరాత్‌తో ఏపీ భాగస్వామ్యం

-మొదటిపేజీ తరువాయి

ఏకతాటిపై నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. తూర్పు తీరానికి గేట్‌వేగా ఉన్న ఏపీ, పశ్చిమ తీరంలో కీలకంగా ఉన్న గుజరాత్ సమన్వయంతో పనిచేస్తే సముద్ర, పోర్టుల ఆధారిత పరిశ్రమలు గణనీయమైన వృద్ధిని సాధిస్తాయని వివరించారు. గుజరాత్ మోడల్ స్ఫూర్తితోనే ఏపీలో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట వంటి నాన్-మేజర్ పోర్టులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పోర్టుల ఆధారిత పారిశ్రామికీకరణ, ప్రైవేట్ పోర్టుల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను పంచుకునేందుకు 'కోస్ట్ టు కోస్ట్' లాజిస్టిక్స్, వాణిజ్య కారిడార్ ఎంతో ఉపకరిస్తుందని ప్రతిపాదించారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఫ్రేమ్‌వర్క్‌ను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. దీనిని ఆదర్శంగా తీసుకుని, ఏపీలోని విశాఖపట్నం, అమరావతి ప్రాంతాల్లో ఆధునిక బిజినెస్ డిస్ట్రిక్ట్‌లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గిఫ్ట్ సిటీలో అమలు చేస్తున్న సింగిల్-విండో క్లియరెన్స్, డెవలపర్లకు ఇచ్చే ప్రోత్సాహకాలపై తమకు అవగాహన కల్పించి, సాంకేతిక సహకారం అందించాలని కోరారు. ఏపీలో సెమీకండక్టర్, గ్రీన్ హైడ్రోజన్ (కాకినాడ హబ్), ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల (కొప్పర్తి, ఓర్వకల్లు) ఏర్పాటు ద్వారా పారిశ్రామిక సప్లయ్ చైన్‌ను పటిష్ఠం చేస్తున్నామని సీఎంకు వివరించారు. అదేవిధంగా, అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడ పున్నమి ఘాట్‌లో జరగనున్న 'విజయవాడ ఉత్సవ్'కు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ను లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు కూడా రావాలని కోరారు. గుజరాత్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలనే సంకల్పం ఉందని, ఇందుకు అవసరమైన భూమిని కేటాయించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ వెంట రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ కూడా ఉన్నారు.

కొత్త మిత్రుల కోసం జగన్ వ్యూహాలు

విజయవాడ : 2024 ఎన్నికల ఓటమి తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో లాగా ఒంటరి పోరాటం చేయడానికి ఇప్పుడు వెనుకడుగు వేస్తున్నారు. కూటమి భుత్వం అత్యంత బలంగా ఉండటం, క్షేత్రస్థాయిలో వైసీపీ కేడర్ చెల్లాచెదురు కావడం, వరుస కేసులు, అరెస్టులతో .. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రత్యక్షంగా , పరోక్షంగా అదనపు బలాల కోసం ఆరాటపడుతున్నారు. తాము ఎవరితోనైనా కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని వైసీపీ ముఖ్య నేత సజ్జల రామకృష్ణారెడ్డి పదే పదే సంకేతాలు పంపుతున్నా.. అటువైపు నుండి సానుకూల స్పందన కరువైంది.జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహాలు ఎప్పుడూ భిన్నంగా ఉంటాయి. ప్రస్తుతం ఆయన పరోక్ష రాజకీయంపైనే ఎక్కువ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో వ్యవస్థలను, కూటమి నేతలను టార్గెట్ చేయడానికి జోసఫ్ రావణ్ వంటి వారిని భారీ బడ్జెట్‌తో రెడీ చేసుకుని, షాడో పాలిటిక్స్ నడుపుతున్నారు. కానీ, ప్రత్యక్షంగా తన ఓటు బ్యాంకుకు అదనపు ఓటు బ్యాంకును జోడించగల బలమైన పార్టీలను మాత్రం ఆయన దరిచేర్చుకోలేకపోతున్నారు. మరోవైపు జడ శ్రవణ్ కుమార్ వంటి నేతలు, దళిత ఓటు బ్యాంకును టార్గెట్ చేస్తూ జగన్ రాజకీయాలలోని లోపాలను ఎండగడుతున్నారు. ఇది వైసీపీకి కోలుకోలేని దెబ్బగా పరిణమించే అవకాశం ఉంది.ప్రస్తుత రాజకీయ సమీకరణాలలో జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో కలిసే అవకాశం ఏమాత్రం లేదు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికి నామమాత్రంగానే ఉన్నా, జాతీయ స్థాయిలో ఆ పార్టీతో వైసీపీ బంధం కుదరదు. పైగా, రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలిగా ఉన్న తన సోదరి వైఎస్ షర్మిల తో ఉన్న తీవ్రమైన ఆస్తుల వివాదం, రాజకీయ వైరం కారణంగా జగన్ కాంగ్రెస్‌తో వెళ్లాలనుకున్నా వెళ్లలేరు. ఇక మిగిలిన ప్రధాన పార్టీలన్నీ కూటమిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో, కనీసం కమ్యూనిస్టు పార్టీలైనా వైసీపీతో కలిసి వస్తాయని జగన్ ఆశిస్తున్నారు. ఇందుకోసం లెఫ్ట్ పార్టీల నేతలతో వైసీపీ రాయబారాలు నడుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.కనీసం లెఫ్ట్ పార్టీలైనా వైసీపీతో కలిసి నడుస్తాయా? అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. కమ్యూనిస్టు పార్టీలు సిద్ధాంతపరంగా బీజేపీని తీవ్రంగా వ్యతిరేకిస్తాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంట్‌లో పదేళ్లపాటు పరోక్షంగా పూర్తి మద్దతు ఇచ్చిన వైసీపీతో కమ్యూనిస్టులు కలవడం అంత ఈజీ కాదు.

కమల్ అమృత్ వాణి-266



సద్విచారః సదాచారః సదా శ్రేయసి వర్తతే।
యస్య చింతా శుభా నిత్యం తస్య
జీవనముత్తమమ్ ॥
తాత్పర్యం. మన ఆలోచనలు మన ప్రవర్తనకు పునాది.మంచి ఆలోచనలు మంచి పనులకు ప్రేరణనిస్తాయి.మనసులో స్వచ్ఛత ఉంటే మాటల్లోనూ, చేతల్లోనూ మంచితనం కనిపిస్తుంది.ఎవరూ చూడనప్పుడు కూడా మంచిని ఆచరించడం నిజమైన వ్యక్తిత్వానికి గుర్తు.సదాలోచన మనసుకు ప్రశాంతతనిస్తుంది. సదాచారం సమాజంలో గౌరవాన్ని తెస్తుంది. అందుకే మంచి జీవితం కావాలంటే ముందుగా మన ఆలోచనలను మంచిగా తీర్చిదిద్దుకోవాలి.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నాయకులు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 24

కడప – పులివెందుల ప్రధాన రహదారి లోని భూమయ్యగారివల్లె ఆర్చి వద్ద లారీ ఢీ కొని ఐదు మందికి తీవ్ర గాయాలు జరిగిన సంఘటన చోటు చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న వేముల మండలం భూమయ్యగారివల్లె ఆర్చ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మీనారాయణమ్మ కుటుంబ సభ్యులను టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి సోదరులు పేర్ల శేషారెడ్డి , తుంగభద్ర హై లెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పరామర్శించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో





వేల్పుల గ్రామ టీడీపీ నాయకులు సింగల్ విండో రాగిపిండి సుధాకర్ రెడ్డి , అమర్నాథ్ రెడ్డి , మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం -- అవయవ దానం -- హెచ్ఐవీపై అవగాహన



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 24

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (APSACS) సహకారంతో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం మరియు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమాల సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ఆహార సాంకేతిక కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం పులివెందుల ఆహార సాంకేతిక కళాశాలలో రక్తదానం, అవయవ దానం, హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎన్. ఖాజా మొయిద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, ఒక్క యూనిట్ రక్తం ద్వారా మూడు నుంచి నాలుగు మంది వరకు రోగులకు జీవనాధారం కల్పించవచ్చని తెలిపారు. ప్రమాదాలు, ప్రసవాలు, శస్త్రచికిత్సలు, రక్తహీనత వంటి పరిస్థితుల్లో రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని, అందువల్ల ఆరోగ్యవంతులైన యువత నిరంతరం స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి మరింత మంది దాతలను తయారు చేయాల్సిన అవసరం



ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆహార సాంకేతిక కళాశాల ఇన్‌ఛార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ అరుణ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే మానవతా విలువలు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెరుగుతుందని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని సూచించారు. రక్తదానం, నేత్రదానం, అవయవదానం వంటి సేవా కార్యక్రమాలు మానవత్వానికి నిదర్శనమని తెలిపారు. ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్, సుఖ వ్యాధుల వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యత గురించి వివరించారు. హెచ్ఐవీ పట్ల సమాజంలో ఇప్పటికీ ఉన్న అపోహలు, వివక్ష భావాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. సరైన అవగాహన, జాగ్రత్తలతో హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టవచ్చని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ నజ్మా, డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందుతున్నాయని తెలిపారు. రక్తదానం వంటి కార్యక్రమాలు యువతను సమాజ సేవ వైపు మళ్లించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం



సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు మాట్లాడుతూ, రక్తదానం, నేత్రదానం, అవయవ దానాలపై సమాజంలో మరింత విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మరణానంతరం అవయవ దానం చేయడం ద్వారా అనేక మందికి కొత్త జీవితం ప్రసాదించవచ్చని తెలిపారు. నేత్రదానం ద్వారా అంధులకు వెలుగు అందించవచ్చని, ప్రతి కుటుంబం దాతృత్వ భావనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత స్వచ్ఛందంగా దాతలుగా నమోదు చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్న భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీలో "రక్తదానం చేయండి -- ప్రాణాలను కాపాడండి", "అవయవ దానం మహాదానం", "నేత్రదానం చేయండి -- అంధులకు వెలుగు ఇవ్వండి", "హెచ్ఐవీపై అవగాహన పెంచండి -- వివక్షను దూరం చేయండి" వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీని చూసిన స్థానిక ప్రజలు కూడా దాతృత్వ కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరిచారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సిబ్బంది, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మొదటి ప్రాధాన్యత

-పులివెందుల అర్బన్ ఎస్సైగా ఎం.సుభాన్ బాధ్యతల స్వీకరణ

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 24:



పులివెందుల పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్సై)గా ఎం.సుభాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ,ప్రజల భద్రతకే తన మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.?బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు, పారదర్శకమైన పోలీసింగ్ వ్యవస్థను నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు .పులివెందులలో శాంతిభద్రతలు,సామరస్యం కాపాడటంలో ప్రజలు, మీడియా ప్రతినిధులు తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బాధితులు ఎవరైనా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించవచ్చని ఈ సందర్భంగా ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శుభాన్ కు పోలీస్ సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ప్రతి ఒక్కరూ 'ఫ్రైడే -- డ్రైడే' పాటించాలి

-పులివెందుల సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 24



ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పులివెందుల సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పిలుపునిచ్చారు. డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులను అరికట్టేందుకు వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన 'ఫ్రైడే -- డ్రైడే' కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని ఆయన కోరారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డెంగ్యూ వ్యాప్తి చేసే ఈడిస్ దోమలు ఇళ్లలోని మంచి నీటి నిల్వల్లోనే గుడ్లు పెడతాయని తెలిపారు. దోమ గుడ్డు దశ నుంచి వూర్తి దోమగా మారడానికి 7 నుంచి 10 రోజుల సమయం వడుతుందన్నారు. ప్రతి శుక్రవారం నీటి నిల్వలను పూర్తిగా ఖాళీ చేసి ఆరబెట్టడం వల్ల దోమల జీవిత చక్రం తెగిపోయి, లార్వాలు నశిస్తాయని వివరించారు.

-పాటించాల్సిన నివారణ చర్యలు:

?ప్రతి శుక్రవారం ఉదయం ఇళ్లలోని డ్రమ్ములు, సిమెంట్ తొట్టెలు, బిందెలలోని నీటిని ఖాళీ చేసి, లోపలి అంచులను గుడ్డతో గట్టిగా రుద్ది కడిగి ఎండబెట్టాలి.ఎయిర్ కూలర్లు, ఫ్రిడ్జ్ వెనుక ఉండే వేస్ట్ వాటర్ ట్రేలలోని నీటిని తొలగించి పొడిగా ఉంచాలి.పూల కుండీలు, ఇండోర్ మొక్కలలోని నీటిని వారానికోసారి మార్చాలి.ఇంటి డాబాలు, పెరట్లో నిరుపయోగంగా వడి ఉన్న కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ కప్పులు, పాత టైర్లను వెంటనే తొలగించాలి. ఒకరి ఇంట్లో దోమలు పెరిగితే చుట్టుపక్కల కాలనీ అంతటికీ ప్రమాదకరమని, అందరూ కలిసికట్టుగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వారానికి కేవలం 15 నిమిషాలు కేటాయించి 'డ్రైడే' పాటిస్తే ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణతో పాటు ఆసుపత్రుల ఆర్థిక భారాన్ని తప్పించుకోవచ్చని సిద్దయ్య పేర్కొన్నారు.

ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర కమిటీలో శ్రీనివాసులుకు సముచిత స్థానం

-జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య హర్షం

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 24

ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర నూతన భవన నిర్మాణానికి సంబంధించి ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక "స్థల నిర్ధారణ కమిటీ" సభ్యుడిగా వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షులు బలవనూరు శ్రీనివాసులు నియమితులవడం పట్ల జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య హర్షం వ్యక్తం చేస్తూ, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ. బలవనూరు శ్రీనివాసులు గత నాలుగు దశాబ్దాలుగా ఉద్యోగుల హక్కుల సాధన కోసం, సంఘ బలోపేతం కోసం ఎంతో నిజాయితీగా, నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. ఆయన అంకితభావానికి రాష్ట్ర నాయకత్వంలో ప్రత్యేక గుర్తింపు లభించింది. ఉద్యోగుల చిరకాల స్వప్నమైన రాష్ట్ర నూతన భవన నిర్మాణ స్థల నిర్ధారణ కమిటీలో ఆయనకు సభ్యుడిగా అవకాశం కల్పించడం జిల్లా ఉద్యోగులందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ఉద్యోగుల శ్రేయస్సుకు మరింతగా తోడ్పడాలని ఆకాంక్షించారు. శ్రీనివాసులు నిబద్ధతను గుర్తించి, ఈ కీలక బాధ్యతలు అప్పగించిన ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు అలవర్తి విద్యాసాగర్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ కి జిల్లా ఉద్యోగుల తరఫున సిద్దయ్య ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.



అనంతపురంలో నూతనంగా వేద డెంటల్ కేర్ ప్రారంభం



కదిలించే వార్త :అనంతపురం, సెప్టెంబర్ 24:

అనంతపురం పట్టణంలోని జీసస్ నగర్, మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో వేద డెంటల్ కేర్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ను నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా , కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్, శ్రీహరి మాట్లాడుతూ తమ క్లినిక్‌లో డెంటల్ ఇంప్లాంట్స్, రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, క్లియర్ అలైనర్స్, క్రౌన్స్, క్లిప్పు ట్రీట్‌మెంట్, డెంటచర్స్ , స్మైల్ డిజైనింగ్ తదితర దంత వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక వద్ధతులతో దంత సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అనంతపురం వట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీహరి కోరారు. సమయం ఉదయం 9:30 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో కలరు సెల్ నెంబర్ 7207532306

అవయవ దానం మహాదానం-నేత్రదానం చేయండి -- అంధులకు వెలుగు ఇవ్వండి",

-రక్తదానం, అవయవ దానం, హెచ్ఐవీపై' అవగాహన కార్యక్రమం

పులివెందుల,కదిలించే వార్త సెప్టెంబర్ 24:





పులివెందుల ఆహార సాంకేతిక కళాశాలలో "జాతీయ సేవా పథకం వ్యవస్థాపక దినోత్సవం" సందర్భంగా 'రక్తదానం, అవయవ దానం, హెచ్ఐవీపై' అవగాహన కార్యక్రమం మరియు పులివెందులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం?పులివెందుల ఆహార సాంకేతిక కళాశాలలో "జాతీయ సేవా పథకం వ్యవస్థాపక దినోత్సవం" కార్యక్రమం గురువారం సెప్టెంబర్ 24న జరిగింది. ఈ కార్యక్రమం ఆహార సాంకేతిక కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం మరియు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (APSACS), ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం పులివెందుల ఆహార సాంకేతిక కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో రక్తదానం, అవయవ దానం, హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై విస్తృత అవగాహన కళాశాల విద్యార్థి వాలంటీర్లకు నిర్వహించారు, అనంతరం విద్యార్థి వాలంటీర్లు అవగాహన ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఇంజినీర్ నజ్మా, డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందుతున్నాయని తెలిపారు. రక్తదానం వంటి కార్యక్రమాలు యువతను సమాజ సేవ వైపు మళ్లించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎన్. ఖాజా మొయిద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, ఒక్క యూనిట్ రక్తం ద్వారా మూడు నుంచి నాలుగు మంది వరకు రోగులకు జీవనాధారం కల్పించవచ్చని తెలిపారు. ప్రమాదాలు, ప్రసవాలు, శస్త్రచికిత్సలు, రక్తహీనత వంటి పరిస్థితుల్లో రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని, అందువల్ల ఆరోగ్యవంతులైన యువత నిరంతరం స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి మరింత మంది దాతలను తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఆహార సాంకేతిక కళాశాల ఇన్‌ఛార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ అరుణ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే మానవతా విలువలు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెరుగుతుందని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని సూచించారు. రక్తదానం, నేత్రదానం, అవయవదానం వంటి సేవా కార్యక్రమాలు మానవత్వానికి నిదర్శనమని తెలిపారు. ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యత గురించి వివరించారు. హెచ్ఐవీ పట్ల సమాజంలో ఇప్పటికీ ఉన్న అపోహలు, వివక్ష భావాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. సరైన అవగాహన, జాగ్రత్తలతో హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టవచ్చని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు మాట్లాడుతూ, రక్తదానం, నేత్రదానం, అవయవ దానాలపై సమాజంలో మరింత విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మరణానంతరం అవయవ దానం చేయడం ద్వారా అనేక మందికి కొత్త జీవితం ప్రసాదించవచ్చని తెలిపారు. నేత్రదానం ద్వారా అంధులకు వెలుగు అందించవచ్చని, ప్రతి కుటుంబం దాతృత్వ భావనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత స్వచ్ఛందంగా దాతలుగా నమోదు చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్న భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీలో "రక్తదానం చేయండి -- ప్రాణాలను కాపాడండి", "అవయవ దానం మహాదానం", "నేత్రదానం చేయండి -- అంధులకు వెలుగు ఇవ్వండి", "హెచ్ఐవీపై అవగాహన పెంచండి -- వివక్షను దూరం చేయండి" వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీని చూసిన స్థానిక ప్రజలు కూడా దాతృత్వ కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ అరుణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఇంజినీర్ నజ్మా, డాక్టర్ రాజేష్, అధ్యాపకులు డాక్టర్ ప్రదీప్, ఎన్ వి సుబ్బారెడ్డి, పీడి డాక్టర్ రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సిబ్బంది, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

మానవత ఆత్మీయ సహకార కమిటీ ఛైర్మన్‌గా చల్లా బాలాజీ

-ఏకగ్రీవంగా ఎన్నుకున్న మానవత కుటుంబ సభ్యులు

వేంపల్లె సెప్టెంబరు 24 (కదిలించే వార్త):



మానవత ఆత్మీయ సహకార కమిటీ వేంపల్లె మండల ఛైర్మన్‌గా చల్లా బాలాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి సమక్షంలో మానవత కుటుంబ సభ్యులు బాలాజీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా చల్లా బాలాజీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఛైర్మన్‌గా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు మానవత సంస్థ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, ఉత్తమ సమాజ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు.అనంతరం మానవత కుటుంబ సభ్యత్వాల నమోదును పూర్తి చేసి, సభ్యత్వానికి సంబంధించిన నగదును రామచంద్రారెడ్డికి అందజేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో మానవత ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, సహాయ ఛైర్మన్ కావలి కృష్ణతేజ, కన్వీనర్ రంగారెడ్డి, అధ్యక్షుడు సుభాష్, జిల్లా సంయుక్త కార్యదర్శి డా. యోగీశ్వర బాబు, గోవర్ధన్, రాజారాం, రెడ్డయ్య, శ్రావణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

-ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 24

పులివెందుల వట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాథునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు



భూమిరెడ్డి ఈశ్వరమ్మ మరణించిన నేత్రదానంతో ఆమె కళ్ళు సజీవం

పులివెందుల,కదిలించే వార్త సెప్టెంబర్ 24:

మరణానంతరం కూడా మరొకరికి వెలుగు పంచాలనే మహోన్నత సంకల్పంతో పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీకి చెందిన భూమిరెడ్డి ఈశ్వరమ్మ (90 సంవత్సరాలు) కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు. బుధవారం రాత్రి ఆమె వయోభారంతో మరణించగా, కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి మానవతా విలువలను చాటారు. మృతురాలి కుమారుడు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కుమార్తెలు ఉపాధ్యాయురాలు శైలశ్రీ, పద్మలీల, గీతేశ్వరి, కోడలు మాజీ సర్పంచ్ ఉమాదేవి, అల్లుళ్లు వెంకట కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, ఎరికల రెడ్డి, మనవళ్లు సాయి శ్రీనివాస్ రెడ్డి, మణికంఠ రెడ్డి, వెంకట జశ్వంత్ రెడ్డి, వెంకట అభినయ్ రెడ్డిలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు మొమ్మెల రాజుకు 9966509364 నంబర్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో టెక్నీషియన్ అరవింద్ మృతురాలి నివాసానికి చేరుకుని పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించారు. అనంతరం వాటిని హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి తరలించారు. ఈ కార్నియాల ద్వారా ఇద్దరు అంధులకు మళ్లీ చూపు ప్రసాదించే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి



అధ్యక్షులు మొమ్మెల రాజు మాట్లాడుతూ, “మనిషి మరణించిన తర్వాత కూడా నేత్రదానం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చు. కంటి చూపు మరణంతో ఆగిపోకూడదు. ఒక వ్యక్తి నేత్రదానం ద్వారా మరో ఇద్దరు వ్యక్తులు ఈ అందమైన ప్రపంచాన్ని చూడగలుగుతారు. భూమిరెడ్డి ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయమైనది. ప్రజలు నేత్రదానంపై ఉన్న అపోహలను విడనాడి ముందుకు రావాలి. మరణానంతరం కూడా తమ అవయవాలు, నేత్రాలను దానం చేయడం ద్వారా అనేక మందికి కొత్త జీవితం అందించవచ్చు” అని అన్నారు. నేత్రదాన కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ప్రతినిధులు పాల్గొని మృతురాలికి ఘన నివాళులు అర్పించారు. నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులను సేవాసమితి తరఫున కృతజ్ఞత



అభినందనలు తెలిపారు

మొక్కలను నాటి సంరక్షించాలి

-పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్

వేంపల్లె సెప్టెంబరు 24 (కదిలించే వార్త):

పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు, మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ అన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి, పెంచి భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్--2 ఆధ్వర్యంలో మూడు రోజుల మెగా మొక్కల నాటే కార్యక్రమాన్ని గురువారం డైరెక్టర్ ప్రారంభించారు. డా. చల్లా రత్నకుమారి సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో క్యాంపస్‌లోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 100 మొక్కలను నాటనున్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ మాట్లాడుతూ.. చెట్లు మనిషి జీవనానికి అవసరమైన ఆక్సిజన్‌తో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని తెలిపారు. క్యాంపస్‌ను పచ్చదనంతో నింపడమే కాకుండా విద్యార్థుల్లో ప్రకృతి సంరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, సమాజంలోనూ



పచ్చదనంపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.నాటిన ప్రతి మొక్కను క్రమం తప్పకుండా సంరక్షించి, వాటి పెరుగుదలను పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల భాగస్వామ్యంతో క్యాంపస్‌ను పచ్చని, ఆరోగ్యకరమైన, పర్యావరణహిత ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. రవికుమార్, డీన్ ఆఫ్ అకడమిక్స్ రమేష్ కైలాష్, ఫైనాన్స్ ఆఫీసర్ జి. రమేష్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. జి. వెంకటేష్, డా. చల్లా రత్నకుమారి, కోటేశ్వరి, డా. కొణప్ప, పి. వెంకట రమణారెడ్డి, క్యాంపస్ మెయింటెనెన్స్ అధికారి వి. బాల ఓబయ్య, సెక్యూరిటీ ఆఫీసర్ జె. శరవణకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. దీప్తి, వివిధ ఎన్ఎస్ఎస్ యూనిట్ల సమన్వయకర్తలు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్తిత్వాన్ని కాపాడుకోవడానికే వైకాపా ఆరాటం!

-ప్రజా సమస్యల కంటే రాజకీయ అస్తిత్వమే ముఖ్యమైందా?

-ఆరోపణలు, నిరసనలతో ప్రజల విశ్వాసం తిరిగి రాదు

-భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

వేంపల్లె సెప్టెంబరు 24 (కదిలించే వార్త):

రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారశైలిని పరిశీలిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కంటే తన రాజకీయ అస్తిత్వాన్ని కాపాడుకోవడంపైనే ఎక్కువ దృష్టి పెట్టినట్లు కనిపిస్తోందని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు.ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ప్రజా సమస్యలపై పోరాడటం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అయితే అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా అంశంపై వైఎస్సార్‌సీపీ అనుసరిస్తున్న బహిష్కరణ వైఖరి, మరోవైపు మీడియా సమావేశాలు, బహిరంగ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాన్ని ఎదుర్కొనే ప్రయత్నాలు ఆ పార్టీ రాజకీయ ప్రాధాన్యతలపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తున్నాయని అన్నారు.ప్రజా సమస్యలపై పోరాటం వేరు.. రాజకీయ ఉనికిని నిలబెట్టుకునేందుకు ప్రతి అంశాన్ని రాజకీయ పోరాటంగా మార్చడం వేరు అని గాలి హరిప్రసాద్ స్పష్టం చేశారు. ఈ రెండింటి మధ్య తేడాను వైఎస్సార్‌సీపీ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.రాజధాని అంశాన్ని 2029 ఎన్నికల్లో ప్రధాన రాజకీయ అంశంగా తీసుకెళ్తామని వైఎస్సార్‌సీపీ ప్రకటించిందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండవచ్చని, అయితే ఇలాంటి అంశాలను కేవలం ఎన్నికల నినాదాలుగా కాకుండా ప్రజలకు స్పష్టమైన విధాన ప్రత్యామ్నాయాలను వివరించే విధంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్‌సీపీ నిరసనలు చేపట్టి విచారణ కోరిందని, ప్రభుత్వం మాత్రం ఆ ఆరోపణలను తిరస్కరించిందని తెలిపారు. ఆరోపణలు, ప్రత్యారోపణల రాజకీయాన్ని పక్కనపెట్టి అధికారిక విచారణలు, ఆధారాలు, న్యాయపరమైన ప్రక్రియ ద్వారా వాస్తవాలను తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. ‘‘ప్రజల కోసం పోరాటమా? లేక పార్టీ రాజకీయ అస్తిత్వం కోసం పోరాటమా?’’ అని వైఎస్సార్‌సీపీని గాలి హరిప్రసాద్ ప్రశ్నించారు.ప్రజలు ఇప్పటికే తమ తీర్పును ఇచ్చారని, ఇక ప్రతిపక్షంగా ప్రజల మధ్య ఉంటూ గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిర్మాణాత్మకంగా ప్రశ్నించాలని సూచించారు. కేవలం ఆరోపణలు, నిరసనలు, రాజకీయ ఉద్రిక్తతలతో ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందడం సాధ్యం కాదన్నారు.రాజకీయ అస్తిత్వం ప్రజల తీర్పుతోనే నిలబడుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ అస్తిత్వం కోసం చేసే ప్రయత్నాలు ప్రజల దృష్టిలో నిలబడవన్నారు.రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, రైతుల సంక్షేమం, మహిళల



భద్రత, పేదల అభ్యున్నతి వంటి అంశాలే రాజకీయాలకు కేంద్రబిందువుగా ఉండాలని.. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలు కాదని గాలి హరిప్రసాద్ స్పష్టం చేశారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



-గర్భిణులకు వండ్ల పంపిణీ.. కళాశాల ప్రాంగణంలో వండ్ల మొక్కల నాటకం

వేంపల్లె సెప్టెంబరు 24 (కదిలించే వార్త):

వై.ఎస్.ఆర్. వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.



కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్లు కుమార్ రాజా, జనార్ధన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మానవతా సంస్థ వ్యవస్థాపకులు ఎన్. రామచంద్ర రెడ్డి, మానవత సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఏ. రామాంజనేయ రెడ్డి, వేంపల్లి మానవతా సంస్థ డైరెక్టర్ ఆర్. గోపి, చైర్మన్ చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు.అనంతరం కళాశాల పరిసర ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో వివిధ రకాల పండ్లను పంపిణీ చేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాల ప్రాంగణంలో వండ్ల మొక్కలను నాటారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సామాజిక బాధ్యతను చాటుకున్నారు.కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు నాగేంద్ర, డా. సతీష్, హరిత, వీరారెడ్డి, పీడీ తేజేంద్ర, బాబు రవిచంద్రతో పాటు అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోరకల్లు రిజర్వాయర్ గేట్ల ఎత్తివేత బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట

-450 ఎకరాల్లో పంట నష్టం.. గ్రామాన్ని వీడిన ప్రజలు

-జలాశయాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి

- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 24 (కదిలించే వార్త):

నంద్యాల జిల్లా పాణ్యం మండలం గోరకల్లు గ్రామం వద్ద ఉన్న గోరకల్లు రిజర్వాయర్ గేట్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తివేయడంతో వరద నీరు గ్రామంలోకి ప్రవేశించడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఈ ఘటన కూటమి ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా నిలిచిందని ఆయన విమర్శించారు.గురువారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ.. మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు గోరకల్లు జలాశయం గేట్లను ఎత్తివేయడంతో కాలువ సామర్థ్యానికి మించి నీరు ప్రవహించిందన్నారు. దీంతో రక్షణకట్ట తెగిపోయి వరద నీరు గోరకల్లు గ్రామంలోకి ప్రవేశించిందని తెలిపారు.అధ్రమత్తమైన గ్రామస్థులు తెల్లవారుజామునే ఇళ్లను విడిచి సమీపంలోని వేణుగోపాలస్వామి కొండపైకి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వరదల కారణంగా సుమారు 450 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.రిజర్వాయర్ గేటును కిందికి దించేందుకు ఎలక్ట్రీషియన్ కొండయ్య ప్రాణాలకు తెగించి చేసిన ప్రయత్నాన్ని తులసిరెడ్డి ప్రస్తావించారు. ఆయన సకాలంలో గేటును కిందికి దించకపోయి ఉంటే పరిస్థితి మరింత తీవ్రంగా మారి, భారీ ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉండేదని అన్నారు. జలాశయాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఈ ఘటనతో స్పష్టమవుతోందని తులసిరెడ్డి ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్ల భద్రత, గేట్ల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.



డిజిటల్ బ్యాంకింగ్‌పై విద్యార్థులకు అవగాహన

-సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్బీఐ ప్రతినిధులు



వేంపల్లె సెప్టెంబరు 24 (కదిలించే వార్త):

డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకోవడంతో పాటు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్బీఐ ప్రతినిధులు విద్యార్థులకు సూచించారు.ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ యూనిట్--6 ఆధ్వర్యంలో డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఇడుపులపాయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో సెంట్రల్ లైబ్రరీ సెమినార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్బీఐ అసిస్టెంట్ మేనేజర్ పి. ప్రదీప్, టీమ్ లీడ్ ఆర్. భారతి విద్యార్థులకు డిజిటల్ బ్యాంకింగ్ వినియోగం, సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు.ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులను సురక్షితంగా ఎలా వినియోగించుకోవాలో వివరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, డెబిట్ కార్డు నంబర్లు, పిన్, ఓటీపీ, పాస్‌వర్డ్ వంటి రహస్య సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, యాప్‌లను తెరవకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకుని, కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్బీఐ టీమ్ లీడ్ శివ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి. కోనప్ప, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందించిన ఎస్బీఐ ప్రతినిధులకు డా. డి. కోనప్ప కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సరఫరా నియంత్రణ పై గురుకులం విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాలు





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 24

పులివెందుల నియోజకవర్గం ఇప్పట్ల వద్ద గల గురుకులం పాఠశాల విద్యార్థులకు విద్యుత్ సరఫరా, నియంత్రణ తదితర అంశాలపై సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇప్పట్ల విద్యార్థులకు వొకేషనల్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్‌వేర్ విద్యార్థులను సబ్‌స్టేషన్‌కు ఇండస్ట్రియల్ విజిట్‌కు తీసుకువెళ్లి విద్యార్థులు సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా, నియంత్రణ మరియు రక్షణ వ్యవస్థ అంశాలపై సబ్‌స్టేషన్ సిబ్బంది ద్వారా విద్యుత్ పరికరాల పనితీరు మరియు వినియోగంపై ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రాక్టికల్ జ్ఞానం పెరిగి విద్యుత్ పరికరాలపై అవగాహన మరియు సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపడతాయని తద్వారా పరిశ్రమల్లో లభించే ఉద్యోగ అవకాశాలు మరియు పని విధానాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి, వొకేషనల్ ట్రైనర్ కవిత మరియు సబ్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులను ప్రోత్సహించి, మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకులం పాఠశాల సిబ్బంది విద్యార్థులు సబ్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

-పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితా, క్లెయిమ్‌ల పరిశీలన





వేంపల్లె సెప్టెంబరు 24 (కదిలించే వార్త):

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026లో భాగంగా వైఎస్సార్ కడప జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు చేతన్ టి.ఎస్., ఐఏఎస్ గురువారం వేంపల్లి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా సాయంత్రం నందివల్లి పీఎస్-217, వేంపల్లిలోని రాజీవ్‌నగర్ పీఎస్-230, 231 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న పనులను పరిశీలించారు. ఎన??యుమరేషన్ ఫారాలు, ఓటర్ల జాబితా, ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిశీలించారు. ఓటర్ల వివరాల నమోదు, సవరణల ప్రక్రియపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లతో నేరుగా మాట్లాడి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు లేదా మార్పులు ఉంటే సంబంధిత దరఖాస్తుల ద్వారా తెలియజేయాలని సూచించారు.కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో, వేంపల్లి తహసీల్దార్, పులివెందుల ఎన్నికల డివ్యూటీ తహసీల్దార్, వేంపల్లి ఆర్ఐతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి సన్నిధిలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి ప్రత్యేక పూజలు

-పదవీ కాలం పూర్తి.. సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు





బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబరు 24

బ్రహ్మంగారిమఠం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) చిలేకాంపల్లి వీరనారాయణరెడ్డి తన ఐదేళ్ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా గురువారం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఐదేళ్ల పాటు ఎంపీపీగా సేవలు అందించే అవకాశం కల్పించిన మండల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో అందరి సహకారంతో మండలాన్ని శక్తివంచన లేకుండా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నేతృత్వంలో రాబోయే రోజుల్లోనూ మండల సమగ్ర అభివృద్ధికై నిరంతరం శ్రమిస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. తనకు సహకరించిన స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మరియు పాత్రికేయులకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక విలేకరులు, ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

మైదుకూరు ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం

-పదవీ కాలం పూర్తి చేసుకున్న జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు

-ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ గోవిందరెడ్డి



మైదుకూరు /బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబరు 24

మైదుకూరు నియోజకవర్గంలో ఐదేళ్ల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవ ప్రదంగా వీడ్కోలు చెబుతూ, వారి సేవలను కొనియాడుతూ మైదుకూరులోని ఎన్ సి సి ఆర్ కళ్యాణ మండపంలో గురువారం "ప్రత్యేక ఆత్మీయ అభినందన సభ" వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాజంపేట శాసనసభ్యులు ఆకెపాటి అమర్‌నాథ్ రెడ్డి, కడప జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదవీ కాలం పూర్తి చేసుకున్న జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలను అతిథులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ... గత ఐదేళ్ల కాలంలో ప్రజలకు, పాలనకు మధ్య వారధిగా నిలిచి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజాసేవే పరమావధిగా శ్రమించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మైదుకూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, నియోజకవర్గ మరియు వివిధ మండలాల ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వి ఆర్ ఏల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె ఆగదు

-వి ఎన్ పల్లి వీఆర్ఏల నిరసన



కడప సెప్టెంబర్. 24 కదిలించే వార్త

రాష్ట్ర వ్యాపితంగా గ్రామ రెవిన్యూ సహాయకుల సమస్య లు పరిస్కారం అయ్యేవరకు సమ్మె ఆగదు అని, మా పోరాటం కొనసాగిస్తామని ఏపీ వీ ఆర్ ఎ జేఏసీ వీరపు నాయుని పల్లె మండల నాయకులు తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు మాట్లాడుతూ వీఆర్ఏలకు తెలంగాణ తరహాలో పేస్కేల్ అమలు చేయాలని నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని వన్ టైం సెటిల్మెంట్ కింద గ్రేడ్ 2

-వీ ఆర్ ఓ పోస్టులను వీ ఆర్ ఏ

లతో భర్తీ చేయాలని వారు కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అన్ని రకాల విధులు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్నామని మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో వీ ఆర్ ఏ లు ముస్తప్ప, కేశవులు, భోగాది, అమీనా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.

-ఘనంగా పి.ఆర్.ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర ప్రథమ మహాసభలు



కడప సెప్టెంబర్ 24 కదిలించే వార్త

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని పి.ఆర్.ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర ప్రథమ మహాసభల్లో పాల్గొన్న వక్తలు కోరారు. కడప నగరంలో ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి ఏపీ టూరిజం హరిత హోటల్ వరకు విద్యార్థులు, యువజనులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హరిత హోటల్‌లో జరిగిన మహాసభకు పి.ఆర్.ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జోగి రామిరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణాన్ని పూర్తి చేసి యువతకు ఉపాధి కల్పించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థి, యువజన సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు, యువజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిక సంస్థలు ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి

-పార్టీ శ్రేణులకు ఎంపీ అవినాష్ రెడ్డి దిశా నిర్దేశం

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 24

రానున్న మున్సిపల్ మరియు స్థానిక సంస్థలు ఎన్నికలకు పార్టీ శ్రేణులు సంసిద్ధంగా ఉండాలని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పులివెందులలోని తన నివాసం నందు తనను కలిసినటువంటి పార్టీ నాయకులను, శ్రేణులను మరియు ప్రజలను వలకరిస్తూ ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే ప్రయత్నం చేశారు. వీటిలో భాగంగానే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులు సిద్ధంగా ఉండాలని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శ్రేణులకు





భరోసా కల్పించారు. ఇటీవల పదవీకాలం ముగిసినటువంటి స్థానిక సంస్థల నేతలు వేంపల్లి జడ్పిటిసి రవికుమార్ తో కలిసి ఎంపీ తో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు, అదేవిధంగా వైకాపా నాయకుడు చెన్నకేశవులు మరియు మాజీ కౌన్సిలర్ వెంకటపతి తదితరులు ఎంపీ అవినాష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల కాలంలో పలు ఉన్నత పదవులలో తమ వర్గానికి అవకాశం కల్పించడం పట్ల ఎంపీ అవినాష్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వై సి పి శ్రేణులు చెన్నకేశవులు,తదితరులు పాల్గొన్నారు.

కడప మేయర్ అభ్యర్థిత్వానికి అరీఫుల్లా వినతి

కడప నెంబర్ 24 కదిలించే వార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కడప మేయర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని మాజీ డిప్యూటీ మేయర్ బి.అరీఫుల్లా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రంతో పాటు తన బయోడేటాను సమర్పించారు. బి.అరీఫుల్లా 2006 నుంచి రెండు పర్యాయాలు కడప టీడీపీ నగర అధ్యక్షుడిగా పనిచేశారు. 2000లో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా, కడప టీడీపీ కౌన్సిలర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. అంతకుముందు టీడీపీలోని వివిధ విభాగాల్లో పార్టీకి సేవలందించారు. 2014లో కార్పొరేటర్‌గా ఎన్నికై ఐదేళ్ల పాటు డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు నిర్వహించారు. డిప్యూటీ మేయర్‌గా ఉన్న సమయంలో కడప నగర అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టినట్లు అరీఫుల్లా తెలిపారు. కడప నగరానికి శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం రూ.75 కోట్లతో లింగంపల్లి సర్వేస్ చెక్‌డ్యామ్ ఏర్పాటుకు నారా లోకేష్‌తో చర్చించి ప్రతిపాదనకు ఆమోదం పొందేలా కృషి చేసినట్లు పేర్కొన్నారు. అలాగే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడి అదనంగా 500 పింఛన్లు మంజూరు చేయించి పంపిణీ చేయించినట్లు తెలిపారు. 16వ జన్మభూమి కార్యక్రమంలో సొంత నిధులు సమకూర్చి నకాష్ ముస్లిం కబరస్తాన్ డ్రైనేజీ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. చంద్రబాబుతో చర్చించి ఎఫ్‌డీఆర్ నిధులు రూ.50 లక్షలతో మాసాపేట సర్కిల్ నుంచి నక్కలగండి వరకు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నకాష్, బుచర్ స్ట్రీట్ ప్రాంతాల్లో మూడు ఉర్దూ పాఠశాలలను ఏర్పాటు చేయించగా, అవి ప్రస్తుతం హైస్కూళ్లుగా కొనసాగుతున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో కడప మేయర్ అభ్యర్థిగా బి.అరీఫుల్లాకు అవకాశం కల్పించాలని టీడీపీ అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు.



పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతిలో కదిలించే వార్త 24 సెప్టెంబర్

తిరుపతిలో నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్, వివేకానంద కూడలి, రాజన్న పార్కు, త్యాగారాజ మండపం వీధి, ఏమ్మార్ వల్లి, వైకుంఠపురం, ఎయిర్ బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. పలు ప్రాంతాల్లో చెత్త కుప్పలు ఉండడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. నగరంలో ఎక్కడైనా చెత్త కుప్పలు కనిపిస్తే, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేయాలని తెలిపారు. ఆయా వార్డుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ప్రజలతో మమేకమై రోడ్లపైన చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. ఏమ్మార్ పల్లి వద్ద గల అన్న క్యాంటీన్ లో ఆహార పదార్థాల నాణ్యతను, టోకెన్ల పంపిణీని పరిశీలించారు. వరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.



పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయండి. స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 24 సెప్టెంబర్

తిరుపతి నగర పాలక కార్యాలయంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా తిరుపతి నగరంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అధ్యక్షతన గురువారం 45 వ స్మార్ట్ సిటీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం జరిగింది. స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. ఈ సమావేశంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సిటీ ఆపరేషన్ సెంటర్ సి.ఓ.సి. బిల్డింగ్ పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. స్మార్ట్ సిటీ ద్వారా చేపట్టిన ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, గ్లో గార్డెన్, వినాయక సాగర్ ప్రాజెక్టుల నిర్వహణపై చర్చించారు. బోర్డు సమావేశంలో కలెక్టర్, ఎస్పీ సుబ్బరాయుడు, తుడా వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్, గోవిందరావు, ఇంజనీర్-ఇన్-చీఫ్ ప్రభాకర్ రావు, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ప్రొఫెసర్ బి.రామచంద్ర రెడ్డి, ప్రొఫెసర్ టి.రమశ్రీ, కార్పొరేషన్ ఎగ్జామినర్ అకౌంట్స్ రామచంద్ర రెడ్డి, ఎస్.ఇ. శ్యాంసుందర్, ఈఈ రవి, జీఎం చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు



ఆత్మ నిర్భర్ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.

తిరుపతి కదిలించే వార్త 24 సెప్టెంబర్

తిరుపతిలో డ్వాక్రా కార్యాలయంలో వీధి వ్యాపారులు ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ పి.కోటేశ్వరరావు, మెప్మా సి.ఎం.ఎం. కృష్ణవేణి తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో తిరుపతి నగరపాలక సంస్థ జీవకోనలో లోక కళ్యాణ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ పి.కోటేశ్వరరావు ,సిటీ మిషన్ మేనేజర్ కృష్ణవేణి, సి. ఓ.కావమ్మ, 45, 48 వార్డుల అర్. పి లు, వీధి విక్రయిదారులు పాల్గొన్నారు. కృష్ణవేణి మాట్లాడుతూ 2.0 ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకం మరియు మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టి ఇన్ మున్సిపల్ ఏరియాస్ ఏపీ మెప్మా ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందిస్తాయని తెలిపారు. మెప్మా ద్వారా రుణ సదుపాయం ఈ పథకం కింద వీధివ్యాపారుల ఆర్థిక సాధికారతకు ఒక గొప్ప మార్గం అని తెలిపారు. . కరోనా మహమ్మారి తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిరు వ్యాపారులను ఆదుకోవడానికి ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. దీని ద్వారా పూచి కత్తు లేకుండా సులభంగా రుణాలు పొందవచ్చు. మొదటి విడత 15000 రుణం పొందవచ్చునని తెలిపారు. మొదటి రుణాన్ని11 నెలలు సకాలంలో తిరిగి చెల్లిస్తే రెండవ విడతకు అర్హులవుతారని, రెండవ విడత 25000 రుణం పొందవచ్చు. రెండవ విడత రుణాన్ని18 నెలలు సకాలంలో తిరిగి చెల్లిస్తే మూడవ విడత కు అర్హులవుతారని తెలిపారు. మూడవ విడత 50000 రుణం పొందవచ్చునని, రుణాన్ని 36 నెలలు సకాలంలో తిరిగి చెల్లించాలని తెలిపారు. 166



మంది వీధి విక్రయ దారులకు పి. ఎం. స్వనిధి రుణాలు యాభై లక్షల ఐదు వేల రూపాయలు యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా నుండి మెగా చెక్కును అందించారు.

తిరుమలలో కన్నులపండువగా భాగ్ సవారి ఉత్సవం





తిరుమల కదిలించేవారు 24 సెప్టెంబర్

తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో సంవత్సరంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరు నటిరోజు "భాగ్ సవారి" ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్త వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు.తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయమిచ్చాడు.అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ భాస్కర్, పేష్కార్ శ్రీ రామ కృష్ణ, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై వైఎస్ఆర్‌సీపీ అనంతపురం అర్బన్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం







అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు తిప్పేస్వామి, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి ముందుగా స్థానిక ఎన్నికలకు సంబంధించి సూచనలు, సలహాలు తెలియజేసిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు

-అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..

సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అతడి అనుచరులు దోపిడీ పాలన సాగిస్తున్నారు. స్వయంగా టీడీపీ కార్యకర్తలు, నాయకులు కూడా ఎమ్మెల్యే, అనుచరుల అరాచకాల గురించి చెబుతున్నారు. వైసీపీ హయాంలో రెండేళ్లు కోవిడ్ పరిస్థితులు ఉన్నా ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందించాం. అభివృద్ధి పనులు చేశాం. అనంతపురం నగరంలోని రూ.1000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టాం. ఈ రోజు దొంగలంతా ఒక చోట చేరి సవాళ్లు విసురుతున్నారు. మా ఐదేళ్ల సంక్షేమం, అభివృద్ధి.. ఈ రెండున్నరేళ్ల అక్రమాలు, అరాచకాలపై చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. పోలీసులకు మేం వర్మిషన్ అడిగితే ఎలాగూ ఇవ్వరు. ఎమ్మెల్యేనే వర్మిషన్ తీసుకుని మునిసిపల్ కార్యాలయం వద్ద అయినా.. టవర్ క్లాక్ వద్ద అయినా చర్చకు సిద్ధమవ్వాలి. ఎమ్మెల్యే, అతడి అనుచరులు తప్పులు చేశారు కాబట్టే పోలీసులు కేసులు పెట్టి జైళ్లకు పంపారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే దగ్గుపాటి దందాలు చేస్తున్నారే గానీ అభివృద్ధి చేయడం లేదు. వైసీపీ అధికారంలో ఉండగా అనంతపురం నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ, ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. గడపగడపకు ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టి సచివాలయాల పరిధిలోని కాలువలు, డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాం. మూడడుగుల రోడ్డు కూడా లేని కాలనీల్లో అభివృద్ధి పనులు జరిగాయి. గత ఎన్నికల్లో మనం చేసిన మంచిని చెప్పుకోలేకపోయాం. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో మనం చేసిన అభివృద్ధి, ప్రతి ఇంటికి అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిద్దాం. కృషి, చిత్తశుద్ధి, ఐకమత్యంతో ముందుకెళ్దాం. అనంతపురం నగరంలోని 62 డివిజన్లతో పాటు మేయర్ స్థానాన్ని గెలుద్దాం.అందరి సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. మీ డివిజన్లలో మీరే అభ్యర్థులను నిలబెట్టుకుని గెలిపించుకోవాలి. సెలెక్ట్.. ఎలెక్ట్ అనే విధానంతో ముందుకెళ్దాం. గతంలో కార్యకర్తలను విస్మరించిన మాట వాస్తవం. ఈ విషయాన్ని మాతో పాటు



అధినేత కూడా గుర్తించారు. భవిష్యత్‌లో అలాంటి పరిస్థితి ఉండదు. కార్యకర్తే అధినేత. రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల మందికి వివిధ హోదాల్లో పదవులు ఇచ్చాం. అనంతపురం నియోజకవర్గంలో 6600 మందికి పదవులు వచ్చాయి. ఇంకా ఎవరైనా ఉంటే అందరికీ పదవులు ఇచ్చి ఐడీ కార్డులు అందజేస్తాం. ఐడీ కార్డులే భవిష్యత్‌లో మీకు గుర్తింపు. ప్రతి ఒక్కరికీ గౌరవం ఐడీ కార్డుతోనే వస్తుంది. మనం అధికారంలో ఉండగా అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణకు రూ.300 కోట్లు కేటాయించి సర్జికల్ బ్లాక్ మొదటి అంతస్తు వరకు నిర్మించాం. ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణానికి ఆర్‌అండ్‌బి స్థలం ఎంపిక చేశాం. కానీ ఇప్పుడు పనులు ఆపేశారు. గుత్తి రోడ్డు నుంచి తడకలేరు వరకు.. పంగల్ రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు జాతీయ రహదారులను విస్తరించాం. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎక్కడకు వెళ్లినా గత ఐదేళ్లలో ఏం జరగలేదు.. 30 ఏళ్లుగా జరగని అభివృద్ధి చేస్తున్నాం అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. కార్పొరేటర్లుగా పనిచేసిన వాళ్లతో పాటు ఆయా డివిజన్లలోని నాయకులు, కార్యకర్తలంతా మనం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయండి. రెండున్నరేళ్ల దోపిడీ పాలనను వివరించండి.అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే ముఖ్యంగా ముందుకెళ్దాం. రిజర్వేషన్లు ఖరారయ్యాక మేయర్ అభ్యర్థి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుంది. ఈసారి ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తాం. కొత్తవాళ్లకు టికెట్ ఇస్తాం.పోలీసుల అక్రమ కేసులు, అరెస్టులకు ఎవరూ భయపడొద్దు. గతంలో వైఎస్ఆర్ హయాంలోనూ మేం ఎన్నికల్లో బలంగా నిలబడ్డాం. ఇప్పుడూ నిలబడతాం. ఎక్కడైనా అధికార పార్టీ నేతలకు తలొగ్గి పోలీసులు వ్యవహరిస్తే అనంత వెంకటరామిరెడ్డి ముందుటాడన్న విషయాన్ని గుర్తుంచుకోండి. నాతో పాటు మన పార్టీ నాయకులంతా మీకు అండగా ఉంటారు. ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొందాం. అధికార పార్టీ నాయకులు చెప్పినట్టే అనంతపురంలో డివిజన్ల విభజన జరిగింది. అయినా పర్వాలేదు. మనం బలంగా నిలబడి 62 స్థానాల్లోనూ విజయం సాధిద్దాం. మనలో అభిప్రాయ బేధాలు ఉండొచ్చు. గత ఎన్నికల్లో ఓడిపోయాక అందరూ బాధపడుతున్న వాళ్లమే. మళ్లీ అలాంటి పరిస్థితి రాకుండా మనమంతా ఐకమత్యంగా ఉందాం. 2029 ఎన్నికల్లో విజయానికి అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే నాంది కావాలి. ర్లమెంట్ పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... అందరి సూచనలు తీసుకునే అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఖచ్చితంగా అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ జెండా ఎగురేద్దాం. గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం నియోజకవర్గంలో రూ.1045 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. ఇక్కడ అభివృద్ధి కోసం నిజాయితీగా పని చేసిన వ్యక్తి అనంత వెంకటరామిరెడ్డి. సంక్షేమం, అభివృద్ధిని అనంతపురం నగరానికి అందించిన వైసీపీ మాజీ కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్లకు ప్రత్యేక అభినందనలు. మనం చేసిన మంచిని ప్రతి ఇంటికి తీసుకెళ్లండి. చంద్రబాబు చేస్తున్న మోసాలను వివరించండి. చంద్రబాబు వెనుకబడిన ప్రాంతాలను విస్మరించి అమరావతి జపం చేస్తున్నారు. కూటమికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. కోవిడ్‌లోనే సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది గత ఎన్నికల్లో జగన్ కంటే సంక్షేమ పథకాలు ఎక్కువ ఇస్తామని చెప్పడంతో చంద్రబాబును ప్రజలు నమ్మారు. రెండున్నరేళ్లలోనే చంద్రబాబు నిజస్వరూపం బయటపడింది. తాము మోసపోయాం అని ప్రజలు గ్రహించారు. చంద్రబాబుకు కుయుక్తులు తెలుసు... మనం యుక్తితో ముందుకెళ్తాం. అందరూ కలిసికట్టుగా స్థానిక ఎన్నికలకు సిద్ధమవుదాం. 2019లో టీడీపీ ఓడిపోతే కేడర్ బయటకు రాలేదు. ఎన్నికల సమయంలోనే వచ్చారు. కానీ మనం ఓడిపోయినా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాం. నిబద్ధత, విధేయత, గెలుపు అవకాశాలు ఉన్న వాళ్లకే ఈసారి టికెట్లు ఇస్తాం. నియోజకవర్గ పరిశీలకుడు తిప్పేస్వామి మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలను అందరూ సీరియస్‌గా తీసుకోండి. పార్టీకి ద్రోహం చేసే వాళ్లను క్షమించే ప్రసక్తి ఉండదు. ఈ విషయాన్ని స్వయంగా జగన్‌మోహన్‌రెడ్డే చెప్పారు. అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ గెలుపు తథ్యం. అందుకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా వెళ్దాం.

స్థానిక ఎన్నికల బలోపేతం దిశగా పత్తికొండలో నియోజకవర్గస్థాయి సమావేశం

-కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: నాయకులు, కార్యకర్తలకు పిలుపు



పత్తికొండ, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

పత్తికొండ: రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పత్తికొండ నియోజకవర్గంలో నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కె.ఈ. శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పత్తికొండ నియోజకవర్గ పరిశీలకులు వడ్డే సిమెంట్ పోలన్న, తుగ్గలి నాగేంద్ర గ్రంథాలయ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి వడ్డే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వ పాలన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం క్లీన్ స్వీప్ చేసేలా క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. సమావేశంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్థానిక ఎన్నికల సన్నద్ధత, పార్టీ బలోపేతం, ప్రజల సమస్యలపై చర్చించారు.

ప్రత్తిపాడు మండల ప్రత్యేకాధికారిగా వి వి వి సత్యనారాయణ

-బాధ్యతలు స్వీకరించిన వి వి వి సత్యనారాయణ



ప్రత్తిపాడు,సెప్టెంబర్ 24 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లాకు చెందిన సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి వి వి సత్యనారాయణ ప్రత్తిపాడు మండల ప్రత్యేక అధికారిగా గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు,సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు.ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.మండలంలో ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని తెలిపారు.మండల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రత్యేక అధికారి వి వి వి సత్యనారాయణ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు,ఏవో ఎ వి ఆర్ ఎస్ ఎన్ మూర్తి పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావంతో ఒమ్మంగి-శరభవరం రహదారి మూసివేత

-ఉత్తరకంచి-పాదురుపాక మీదుగా శరభవరం వైపు వెళ్లాలని సూచన

-శరభవరం,పోతులూరు,చింతలూరు ప్రజలు కొడవలి మీదుగా వెళ్లాలి

-మూసివేసిన రహదారి వైపు ఎవరూ వెళ్లొద్దని అధికారుల హెచ్చరిక

ప్రత్తిపాడు సెప్టెంబర్ 24 (కదిలించే వార్త)



ప్రత్తిపాడు మండలంలో తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఒమ్మంగి-శరభవరం రహదారిని తాత్కాలికంగా మూసివేశారు.రహదారిపై వర్షపు నీరు చేరి ప్రమాదకర పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా రాకపోకలను నిలిపివేసినట్లు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం,తహశీల్దార్ ఎం సూర్యప్రభ,ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు తెలిపారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రహదారి గుండా ప్రయాణించవద్దని అధికారులు సూచించారు.ఒమ్మంగి నుంచి శరభవరం వైపు వెళ్లే వారు ఉత్తరకంచి,పాదురుపాక మీదుగా వెళ్లాలని సూచించారు.అలాగే శరభవరం,పోతులూరు,చింతలూరు తదితర గ్రామాల ప్రజలు కొడవలి మీదుగా రాకపోకలు సాగించాలని అధికారులు సూచించారు.రహదారి పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు వాహనదారులు ఈ మార్గంలో రాకపోకలు సాగించవద్దని,ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అవసరాల గోపాలకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

650 ఎకరాల్లో వరి పంట నీట మునక-ఏవో సుధా మాధురి

-రామకృష్ణాపురం,చిల్లంగి,కిర్లంపూడి గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఏవో

-ముంపు పొలాల్లో నీటిని త్వరగా బయటకు తీయాలని రైతులకు సూచన

కిర్లంపూడి సెప్టెంబర్ 24 (కదిలించే వార్త) :

తుఫాన్ ప్రభావంతో కిర్లంపూడి మండలంలో నీట మునిగిన వరి పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు.గురువారం మండలంలోని రామకృష్ణాపురం,చిల్లంగి,కిర్లంపూడి గ్రామాల్లో వ్యవసాయ అధికారిణి నాగం సుధామాధురి పర్యటించి ముంపునకు గురైన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో సుధా మాధురి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో మండలంలో సుమారు 650 ఎకరాల్లో వరి పంట నీట మునిగినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు.పంటను ముంపు ప్రభావం నుంచి కాపాడుకునేందుకు రైతులు పొలాల్లో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు తీయాలని సూచించారు.ఇందుకోసం పిల్ల కాలువలు ఏర్పాటు చేసుకోవాలని,అవసరమైన చోట ఆయిల్ ఇంజిన్లను ఉపయోగించి నీటిని బయటకు తోడాలని తెలిపారు.వర్ష ప్రభావం తగ్గిన వెంటనే వరి పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు లక్షణాలు కనిపిస్తే ప్లాంటోమైసిన్ 200 గ్రాములు,కాపర్ ఆక్సీక్లోరైడ్ 400 గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు.ఈ వర్యటనలో ఏఈఓ ఎన్. నీతారామమూర్తి,వీఏఏ పార్వతి పాల్గొన్నారు.



లారీ యూనియన్ ఆధ్వర్యంలో నేత్రపర్వంగా భారీ అన్నదానం

జగ్గంపేట సెప్టెంబర్ 24 (కదిలించే వార్త) :


జగ్గంపేటలోని లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ భవనంలో లారీ యూనియన్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని నిర్వహించిన భారీ అన్నసమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షం కురుస్తున్నప్పటికీ, భక్తుల ఉత్సాహానికి, నిర్వాహకుల దీక్షకు అది అడ్డుకాలేకపోయింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ?ఈ సందర్భంగా లారీ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ 1982లో ప్రారంభమైన తమ లారీ యూనియన్ ఆధ్వర్యంలో గత నాలుగు వదుల కాలంగా ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏటికేడు భక్తుల సంఖ్య మరియు కార్యక్రమ పరిమాణం పెరుగుతోందే తప్ప ఎన్నడూ తగ్గలేదని, ఏటా వేలాది మందికి అన్న ప్రసాద వితరణ చేయడం తమకు ఎంతో తృప్తినిస్తుందని పేర్కొన్నారు. ?కేవలం ధార్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, లారీ వృత్తిలో ఉన్న కార్మికులు, డ్రైవర్లు, క్లీనర్లు ప్రమాదాలకు గురైతే తమ యూనియన్ ద్వారా తక్షణ సహాయం అందిస్తూ వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటున్నామని లారీ యూనియన్ నాయకులు వెల్లడించారు. ఎంతటి ప్రతికూల వాతావరణం, భారీ వర్షం ఉన్నప్పటికీ భక్తుల సహకారంతో అన్నసమారాధన కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా పూర్తి చేయడం ఆనందంగా ఉందన్నారు.?ఈ





కార్యక్రమంలో లారీ యూనియన్ ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం కె వి రాజు, కోశాధికారి మూరిశెట్టి గణేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజులతో పాటు మూరిశెట్టి రాధాకృష్ణ, సుంకర శ్రీనివాసరావు, గండి చక్రధర రావు, బి. ఆంజనేయ రాజు, పులవర్తి శ్రీనివాసరావు, జే. సురేష్ కుమార్ మరియు ఇతర యూనియన్ సభ్యులు, ప్రతినిధులు విశేషంగా పాల్గొన్నారు.

వేలంక, వీరవరం ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నెహ్రూ పర్యటన



-అధికారులతో కలిసి వరద బాధితులకు పరామర్శ

కిర్లంపూడి సెప్టెంబర్ 24 (కదిలించే వార్త) :

కిర్లంపూడి మండలం వేలంక, వీరవరం గ్రామలలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు, లోతట్టు ప్రాంతాల్లోని నివాస గృహాలు నీట మునిగాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న ఈ వర్షాల నేపథ్యంలో జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ,టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ గురువారం ఎమ్మార్వో, ఎండిఓ లతో కలిసి వేలంక, వీరవరం గ్రామాలలో జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మోకాళ్ళు లోతు వరద నీటిలోకి దిగి స్వయంగా వరద బాధితులను పరామర్శిస్తూ కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వరద ప్రభావిత ప్రాంతాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నీట మునిగిన వరి పొలాలను, వరద నీటిలో చిక్కుకున్న ఇళ్లను స్వయంగా పరిశీలించి బాధితులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తడిసిన గోడలకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, వంట నష్టపోయిన రైతులను, ఇళ్లు ముంపునకు గురైన బాధితులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, తూము కుమార్, గండే కాశి ఎంపీడీవో హరికృష్ణ, ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట మండలంలో 9 వ రోజుకు చేరిన వి.ఆర్.ఏ ల సమ్మె

-భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దీక్షలో కూర్చొన్న వి.ఆర్.ఏ లు

జగ్గంపేట సెప్టెంబర్ 24 (కదిలించే వార్త)



జగ్గంపేట మండల వ్యాప్తంగా వి ఆర్ ఏ లు చేస్తున్న దీక్ష తొమ్మిదవ రోజుకు చేరింది. భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వి ఆర్ ఏ లు పట్టు విడవకుండా దృఢ సంకల్పంతో వి ఆర్ ఏ లు దీక్షను కొనసాగిస్తున్నారు..ఇంత భయంకరమైన తుఫాన్నీ కూడా లెక్కచేయకుండా వి ఆర్ ఏ లు జిల్లాలో వ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం నెరవేర్చాలని సమ్మె పోరు లో నిమగ్నమై ఉన్నారు.ఈ సందర్భంగా మండలంలో ఉన్న వి.ఆర్.ఏ ల జిల్లా అధ్యక్షుడు సురేష్ ఇశ్రాయేలు అధ్వర్యం లో మహాత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వి.ఆర్.ఏ ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మండల అధ్యక్షుడు ఇస్సాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మౌళి,సహాయ కార్యదర్శి ప్రభావతి,డివిజన్ ఉపాధ్యక్షులు చిట్టిబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో నిండుతున్న సుబ్బారెడ్డి సాగర్

-సాగునీటిపై రైతుల్లో చిగురించిన ఆశలు

ప్రత్తిపాడు,సెప్టెంబర్ 24 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు సుబ్బారెడ్డి సాగర్‌కు భారీ వర్షాలతో జలకళ వచ్చింది.కొంతకాలంగా వర్షాభావ పరిస్థితులతో సాగునీటి లభ్యతపై రైతుల్లో ఆందోళన నెలకొంది.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో సాగునీటి అవసరాలకు నీటిని వినియోగించరాదంటూ జిల్లా కలెక్టర్ సైతం ఆదేశాలు జారీ చేశారు.తాజాగా కురిసిన భారీ వర్షాలతో సుబ్బారెడ్డి సాగర్‌లోకి భారీగా వరదనీరు చేరింది.దీంతో సాగర్‌లో నీటి మట్టం గణనీయంగా పెరిగి కళకళలాడుతోంది.సాగర్‌కు జలకళ రావడంతో పరిసర ప్రాంతాల రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.వర్షాలు ఇలాగే కొనసాగితే సుబ్బారెడ్డి సాగర్‌లో నీటి నిల్వలు మరింత పెరిగి వంటల సాగుకు ఉపయోగపడతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

క్రీడలకు మంచో ఫెర్రర్ ఒక వరం

-క్రికెట్ లో రాణించి పేరు ప్రఖ్యాతులు తీసుకురండి

-రాయదుర్గంలో క్రికెట్ సెలక్షన్స్ కు భారీ స్పందన

-రాయదుర్గంలో RDT క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు

రాయదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

కరువు నేల అనంతపురం జిల్లాకు ఆర్డిటి మంచు ఫెర్రర్ క్రీడలకు ఒక వరం లాంటివారు అని గ్రామీణ ప్రాంతాల్లో యువ క్రికెటర్లు క్రీడాకారులను గుర్తించేందుకు అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నారని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అనంతపురంలో నిర్మించారని ఆర్డిటిని అభినందిస్తున్నానని క్రికెట్లో రాణించి జిల్లాకు రాష్ట్రానికి ఎంపికై పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలనిప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాస్ సూచించారు రాయదుర్గం పట్టణంలోని జూనియర్ కాలేజీ మైదానం నందు ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు సభకు మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సెలక్షన్ కమిటీ సభ్యులు యుగంధర్ ప్రదీప్ ప్రవీణ్ కుమార్ షాకీర్ ఆర్డిటి కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఆర్డిటి ఎటి ఎల్ స్కూల్ హెడ్మాస్టర్ కోచ్ హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సభాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారిగా రాయదుర్గంలో క్రికెట్ సెలక్షన్లు నిర్వహిస్తున్నామని దీని ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రికెటర్లను గుర్తించాలన్న లక్ష్యంతో



ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా వ్యాప్తంగా 14 ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించి అక్కడ ప్రతిభ ఉన్న గ్రామీణ క్రికెటర్లను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి వివరించారు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ మచ్చ రామలింగారెడ్డి తనకు ఎన్నో సంవత్సరాలుగా 35 సంవత్సరాల కు పైగా తెలుసునని క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ఎందరో క్రికెటర్లను తయారు చేశారని మహిళా క్రికెట్ ను రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో ప్రారంభించిన చరిత్ర మచ్చ రామలింగారెడ్డి ది అని అటువంటి వారి నాయకత్వంలో రాయదుర్గంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అని కాల్వ శ్రీనివాస్ అన్నారురాయదుర్గం లాంటి ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమం మొట్టమొదటిసారిగా నిర్వహించినందుకు ఆర్డిటి సంస్థని అభినందిస్తున్నానని క్రికెట్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఇక్కడ



ప్రతిభ ఉన్న క్రికెటర్లను ఎంపిక చేసి వారికి ఉత్తమ శిక్షణ ఇవ్వడం ఒక శుభ పరిణామం అని కాలువ శ్రీనివాసులు అన్నారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కాలువ శ్రీనివాసులు సూచించారు రాయదుర్గం ప్రాంతంలో ప్రతి ఏడాది మేము క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుంటామని ఇటువంటి సెలక్షన్లు రాయదుర్గంలో నిర్వహించడంతో రాబోవు రోజుల్లో ఇక్కడ కూడా జిల్లాను స్థాయి క్రికెటర్లు రాష్ట్రస్థాయి క్రికెటర్లు తయారయ్యే అవకాశం ఉందని అందుకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని కాలువ శ్రీనివాసులు హామీ ఇచ్చారు సమావేశం అనంతరం కాలువ శ్రీనివాసులు ను మచ్చ రామలింగారెడ్డి ఘనంగా సన్మానించారు అనంతరం కాల్వ శ్రీనివాసులు క్రికెటర్లను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి లాంఛనంగా క్రికెట్ సెలక్షన్ ప్రారంభించారు.

దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల స్కూటీలు పంపిణీ ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆనంద్, రాష్ట్ర చైర్మన్ శ్రీ గడుపూటి నారాయణస్వామి

















స్వయంగా స్కూటీలను అందజేసిన జిల్లా కలెక్టర్ శ్రీ ఓ.ఆనంద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగుల ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ శ్రీ గడుపూటి నారాయణస్వామి..ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు జిల్లా ఎడి శ్రీమతి అర్చన మరియు వివిధ ప్రతిభావంతుల సంఘాల నాయకులు శ్రీ రాజేష్ , శ్రీ వసంత్ కుమార్ , శ్రీ హరినాథ్ రెడ్డి , శ్రీ భాస్కర్ రెడ్డి , శ్రీ గంగన్న , శ్రీ గంగా నాయుడు , శ్రీ మాబు భాషా , శ్రీ సుధాకర్ – జనసేన , దివ్యాంగ ఉద్యోగ సంఘాల నాయకులు , కూటమి ప్రభుత్వ నాయకులు , కార్యకర్తలు, జిల్లా దివ్యాంగులు , లబ్ధిదారులు మరియు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలపై RO\T / ARO లకు శిక్షణా కార్యక్రమం

-కమిషనర్ జశ్వంత రావు





అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అనంతపురం నగరపాలక సంస్థ నందు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి 36 మంది జిల్లా అధికారులను రిటర్నింగ్ ఆఫీసర్లు (RO) మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు (ARO) గా నియమించడమైనది మరియు వీరందిరికి శిక్షణా కార్యక్రమం ను నగరపాలక సంస్థ, కౌన్సిల్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగినది. మొత్తం 62 డివిజన్ లకు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి మార్గనిర్దేశం చేయడమైనది.

-కమిషనర్ జశ్వంత రావు మాట్లాడుతూ -

రిటర్నింగ్ ఆఫీసర్లు (RO\T) మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లకు (ARO\T) నియమితులైన వారందరికీ మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, కచ్చితంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సామరస్య వాతావరణంలో నిర్వహించి పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రిటర్నింగ్ ఆఫీసర్ (RO) మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ARO) తమకు కేటాయించిన డివిజన్లలోని అన్ని పోలింగ్ స్టేషన్లను క్షేత్రస్థాయిలో సందర్శించి, పోలింగ్ స్టేషన్ భవన పరిస్థితులు, రహణా మార్గాలను వరిశీలించాలని సూచించారు. ప్రతి రిటర్నింగ్ ఆఫీసర్ (RO) కు గరిష్టంగా 4 డివిజన్ల చొప్పున కేటాయించడం జరిగినది. ఈ శిక్షణా కార్యక్రమానికి టౌన్ ప్లానింగ్ అధికారి ఓంకార్, టౌన్ ప్లానింగ్ సూపరింటెండెంట్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ +1 మురళి తదితరులు హాజరు కావడం జరిగినది.

ఆల్బెండజోల్ మాత్ర నమిలేద్దాం-నులిపురుగులను నలిపేద్దాం

-నోడల్ అధికారి అనిల్ కుమార్



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 25వ తేదీన జిల్లా వ్యాప్తంగా 5,99,852 మంది ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరంలోపు వయస్సు కల బాల బాలికలకు, కిషోర్లకు ఆల్బెండజోల్ మాత్ర ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఎన్ డి డి నోడల్ అధికారి, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కట్టా వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మూడేళ్లలో పు పిల్లలకు, అంగన్వాడీ కేంద్రంలో ఆరు సంవత్సరంలోపు పిల్లలకు, ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు కళాశాలలో 19 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి, బడి బయట పిల్లలకు ఆల్బెండజోల్ మాత్ర మింగించాలని ఆయన చెప్పారు. ఆశా కార్యకర్త నుండి ప్రతి అధికారి, ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని సంవత్సరం నిండి రెండేళ్లలోపు బిడ్డకు సగం మాత్ర, మిగిలిన 19 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరికి ఒక మాత్రను అందేటట్లు కృషి చేయాలని చెప్పారు. శిశు సంక్షేమ, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్, స్వర్ణ వార్డు లో సిబ్బందితో సమన్వయంతో నూరు శాతం మందికి ఆల్బెండజోల్ మాత్ర మింగించాలన్నారు. అక్టోబర్ 5వ తేదీన మాపప్ రౌండ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు ప్రసన్న భారతి, విష్ణుమూర్తి, జయలక్ష్మి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సర్వసభ్య సమావేశంను విజయవంతం చేయండి

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రజావేదిక నందు అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అధ్యక్షతన ఈ నెల 25-09-2026న ఉదయం: 11:00 గంటలకు తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం జరగనుంది. కావున సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, యూనిట్ ఇంచార్జులు, క్లస్టర్లు, బీఎల్ ఏ లు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన వలసినదిగా కోరడమైనది.



ఎమ్మెల్యే అమిలినేని నేటి కార్యక్రమాలు



కళ్యాణదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు రేపటి రోజు 25.09.2026న ఉదయం 10.00 గంటలకు ప్రజావేదిక నందు వికలాంగులకు ట్రై స్కూటీలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు..అనంతరం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అధ్యక్షతన ఉదయం 11.00 గంటలకు తెలుగు దేశం పార్టీ సర్వసభ్య సమావేశం జరగనుంది. కావున సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, యూనిట్ ఇంచార్జులు, క్లస్టర్లు, బీఎల్ ఏ లు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొనవలసినదిగా కోరడమైనది.

ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో పంటల సాగు చేపట్టాలి..

-జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో (ప్రైమరీ సెక్టార్) పై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సమీక్ష నిర్వహించారు. ముందుగా గత ప్రైమరీ సెక్టార్ సమావేశంలో చర్చించిన అంశాలపై వివిధ శాఖ అధికారులు తీసుకున్న చర్యలను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో అందిస్తున్న కొర్రలు, జొన్నలు, ఉలవలు, అలసందలు, పెసలు లాంటి ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో పంటల సాగు సాగు చేపట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వర



పీవీకేకేలో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం





అనంతపురం రూరల్, విద్య, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అనంతపురం, సెప్టెంబర్ 24: పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కెరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో నేడు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. వెంకట ప్రతాప్ రెడ్డి ముఖ్య వక్తగా హాజరయ్యారు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, వాటికి అవసరమైన అర్హతలు, నైపుణ్యాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉద్యోగ ప్రకటనలను ఎప్పటికప్పుడు పరిశీలించడం, తమ అర్హతలకు తగిన అవకాశాలను గుర్తించడం, విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్ణయించుకొని ప్రణాళికాబద్ధంగా చదవడం వంటి అంశాల ప్రాధాన్యాన్ని వివరించారు. కళాశాల చైర్మన్ డా. పల్లె వి.కె. కిశోర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు సరైన దిశలో ముందుకు సాగడానికి ఉపయోగపడతాయని అన్నారు. ప్రిన్సిపాల్ డా. బండి రమేశ్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్నవారు ముందుగానే సన్నద్ధత ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి డా. కె. మనోహర్ రెడ్డి, శిక్షణ మరియు ఉద్యోగ నియామకాల అధికారి వహీదా పాల్గొన్నారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన పి. వెంకట ప్రతాప్ రెడ్డికి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

పాత్రికేయ మిత్రుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరం

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ఎండా.. వానా.. కష్టనష్టాలను లెక్కచేయకుండా విధులు నిర్వహించే పాత్రికేయ మిత్రుల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ల ప్రత్యేక చొరవతో శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయ మిత్రుల కోసం ఈ ప్రత్యేక మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తేదీ:- 26 సెప్టెంబర్ 2026, శనివారం వేదిక:- సాయి ఆరామం ఫంక్షన్ హాల్, పుట్టపర్తి, సమయం: ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు

-అందుబాటులో ఉండే వైద్య సేవలు

సూపర్ స్పెషాలిటీ సేవలు:-- కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, ఊపిరితిత్తుల వైద్యం, ఎండోక్రైనాలజీ ఉ దయాబెటాలజీ, ఆర్థోపెడిక్స్ ఉ స్పైన్, యూరాలజీ, గైనకాలజీ ఉ ప్రసూతి, కంటి వైద్యం, జుచీ, డెర్మటాలజీ, సైకియాట్రీ ఉ మెంటల్ హెల్త్, రేడియాలజీ ఉ ఇమేజింగ్ తదితర సేవలు.

-ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఉ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిపుణుల ఆధ్వర్యంలో:-- క్యాన్సర్ నిపుణుల సంప్రదింపులు, ూral Cancer Screening, Breast Cancer Screening, Cervical Cancer Screening, Prostate ´, PAP Smear, Mammography, Ultrasound, Digital X-Ray, Early Detection & Counselling, తదువరి చికిత్సకు మార్గదర్శకాలు -ఇతర ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు ECG, 2D Echo, X-Ray, Ultrasound, Lab Investigations, Eye Screening, Dental Check-up తదితర సేవలు అందుబాటులో ఉంటాయి. వైదేహి హాస్పిటల్ -- బెంగళూరు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఉ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, ూ×మీ -- తిరుపతి, ఖ×మీ--సవీరా -- అనంతపురం వైద్య నిపుణుల బృందాలు ఈ శిబిరంలో సేవలు అందించనున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయ మిత్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని కోరుతున్నాము. మీ ఆరోగ్యం.. మీ కుటుంబానికి భరోసా. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి -- ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి.



గొడ్డలి పార్టీపై తిరగబడే రోజు దగ్గరలోనే ఉంది.. పరిటాల సునీత

-ఉపాధ్యాయులపై కూడా దాడులకు పాల్పడుతున్న దుర్మార్గులు వైసిపి వారు

-రాప్తాడులో 61 మందికి రూ.42.25 లక్షల చెక్కుల పంపిణీ

-ఎన్టీఆర్, పరిటాల రవి గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్న సునీత


రాప్తాడు, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :


సైకో చేష్టలతో రాష్ట్రంలో అశాంతి రేపుతున్న గొడ్డలి పార్టీపై తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాప్తాడు ఎంపీడీవో కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని 6మండలాలకు చెందిన 61మంది లబ్ధిదారులకు రూ.42లక్షల 25వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె అందజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాగానే ప్రజారోగ్య రంగాన్ని గాడిన పెట్టిందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవను బలోపేతం చేయడంతో పాటు, ఎక్కడైనా పేద ప్రజలు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే.. వారిని ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఒక ఆపద్బంధువులా ఆదుకుంటున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 1,534 మంది లబ్ధిదారులకు రూ.11కోట్ల 75లక్షల సాయాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తుంటే దాన్ని ఓర్వలేక వైసీపీ నాయకులు వారి అరాచకాలను నేటికీ కొనసాగిస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి... 16,000 మందికి పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారన్నారు. అయితే ఇందులో అక్రమాలు జరిగాయి అంటూ నారా లోకేష్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. చదువు చెప్పే ఉపాధ్యాయులపై దాడులకు తెగబడుతున్నారంటే వారు ఏ స్థాయికి తెగించారో అర్థమవుతోందన్నారు. ఉపాధ్యాయులకు కూడా సహనం కొంతవరకే ఉంటుందని వారు కూడా సైకో బ్యాచ్ పై తిరగబడతారన్నారు. మరోవైపు రాప్తాడులో నారా లోకేష్ పర్యటన వేల మందితో దిగ్విజయంగా సాగితే ఓర్వలేక కొందరి నాయకులు ఇష్టం వచ్చినట్టు వాగుతున్నారన్నారు. పరిటాల రవి ఫ్యాక్షన్ చేసి ఉంటే మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు విచారణ చేయలేదని నిలదీశారు. 24 మందిని అతి దారుణంగా పొట్టన పెట్టుకున్న చరిత్ర మీదని విమర్శలు చేశారు. కనీసం సొంత గ్రామానికి రోడ్డు కూడా వేయించలేని వారు కూడా నారా లోకేష్, పరిటాల రవి వంటి వారిని విమర్శలు చేస్తున్నారని... ముందు వాళ్ల స్థాయి ఏంటో తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత హితవు పలికారు.






పండమేరు వాగు వద్ద అభివృద్ధి పనులు వేగవంతం చేయండి







-అధికారులతో సమీక్షలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

-రూ.12.50 లక్షల విలువైన 3చక్రాల వాహనాలు పంపిణీ

-ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపిన ఎన్‌కేయూ కాంట్రాక్ట్ ఉద్యోగులు

-ఎంజీబీఎన్ నీటు సాధించిన విద్యార్థినికి అభినందనలు

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

రాప్తాడు సమీపంలోని పండమేరు వాగు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను, అలాగే జేఎన్‌టీయూ నుండి రాప్తాడు వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ మరియు పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో, నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. ఈ పనులు పూర్తయితే జేఎన్టీయూ నుంచి రాప్తాడు వైపుకు వెళ్లే ప్రయాణికులకు వాహనదారులకు ఎంతో ఉపయోగం చేకూరనుందన్నారు. త్వరితగతిన ఈ పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష అనంతరం రాప్తాడు నియోజకవర్గానికి చెందిన 10 మంది దివ్యాంగులకు వంద శాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటారు వాహనాలను ఎమ్మెల్యే పరిటాల పంపిణీ చేశారు. రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, అధికారులతో కలిసి ఆమె ఈ వాహనాలను అందజేశారు. ఒక్కొక్క వాహనం విలువ రూ.1.25 లక్షలు కాగా, మొత్తం రూ. 12.50 లక్షల విలువైన వాహనాలను లబ్ధిదారులకు అందజేశారు. దివ్యాంగుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇప్పటికే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న 200 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు జీ.వో.నెంబర్.5 ద్వారా మినిమం టైం స్కేల్ (MTS) వర్తింపజేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో లబ్ధి పొందిన ఉద్యోగులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించినందుకు ప్రభుత్వానికి, ఇందుకు చొరవ చూపిన ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల విషయంలో ఈ ప్రభుత్వం ఎప్పటికీ సానుకూలంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ కు చెందిన



మంజునాథ్ కుమార్తె దుర్గ శ్రీ పుత్తూరులోని అన్నా గౌరీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని దుర్గ శ్రీని ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

ఎల్‌నినో--కరువు నుంచి అనంత రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

-అనంతపురం జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలి

-కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అనంతపురం జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, తీవ్ర ఉష్ణోగ్రతలు, ఎల్‌నినో ప్రభావంతో వంటలు తీవ్రంగా దెబ్బతిని రైతాంగం ఆర్థికంగా నష్టపోయింది. రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, ఐఎఫ్‌టీయూ, రాయలసీమ విద్యావంతుల వేదిక, ఎస్సీ--ఎస్టీ జేఏసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగమేశ్ సర్కిల్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేవట్టారు. ఈ సందర్భంగా సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి జి. వేమన, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి వెంకటేష్ , ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సాకే హరి , ఐఎఫ్టియు నగర అధ్యక్షులు దావీద్ మాట్లాడుతూ... మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురవకపోవడం, తీవ్ర ఉష్ణోగ్రతలు కొనసాగడంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. సాగు కోసం పెట్టిన పెట్టుబడులు చేతికందక అప్పుల భారం పెరుగుతోందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి ప్రత్యేక కరువు సహాయక ప్యాకేజీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లు అనంతపురం జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలి. ప్రత్యేక కరువు సహాయక ప్యాకేజీని ప్రకటించాలి. వంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణ పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి. హార్టికల్చర్ రైతులకు ఎకరాకు రూ.50,000, ఇతర పంటలకు కనీసం రూ.30,000 నష్టపరిహారం చెల్లించాలి. పెనకచెర్ల డ్యామ్, పీఏబీఆర్ డ్యామ్‌లకు వెంటనే నీటిని విడుదల చేసి ఆయకట్టు పంటలకు సాగునీరు అందించాలి. ఉపాధి హామీ పథకం వనిదినాలను 200 రోజులకు పెంచాలి. ఉపాధి హామీ కూలీలకు రోజువారీ కనీస వేతనం రూ.500 చెల్లించాలి. సోలార్, విండ్ ప్రాజెక్టుల పేరుతో రైతుల భూములపై ఒత్తిడి తేవడం నిలిపివేయాలి. రైతుల భూములు, హక్కులు, జీవనోపాధికి పూర్తి రక్షణ కల్పించాలి. రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదలకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రులు సబితమ్మ, సత్యకుమార్ యాదవ్ వెంటనే స్పందించి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకోకపోతే రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ యమ్ యల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటి సభ్యులు టి.యన్ వలి, పరుశురాముడు బాలకృష్ణ , లక్ష్మీనారాయణ, మహబూబ్ సాబ్, నవీర్, రాజయ్య , ఐఎఫ్టియు కమిటీ సభ్యులు ఈశ్వరయ్య నరసప్ప దాదు బి రామంజి నాగభూషణం కదిరప్ప కార్తీక్ , ఈశ్వరయ్య ప్రగతిశీల అరుణోదయ సంస్కృతిక వేదిక జిల్లా నాయకులు ముత్యాలు , అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు శివయ్య , చంద్రమక్క , రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా నాయకురాలు లక్ష్మి , బుడగ జంగాల రాష్ట్ర నాయకులు అంజి తదితరులు పాల్గొనడం జరిగినది.

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఐదేళ్ల పదవీ కాలం విజయవంతం: శ్రీమతి బోయ గిరిజమ్మ

-ఘనంగా జడ్పీటీసీలు, జడ్పీ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు -- ఆత్మీయ సన్మాన కార్యక్రమం









అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అనంతపురం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులందరినీ శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా విజయవంతమైన ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్నందుకు గాను జిల్లాలోని జడ్పీటీసీలు, జడ్పీ సీఈఓ, డివ్యూటీ సీఈఓలు మరియు వరిపాలనా సిబ్బంది అంతా కలిసి చైర్‌పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు మాట్లాడుతూ, తనకు ఈ ఉన్నతమైన అవకాశాన్ని కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, తన గెలుపునకు సహకరించిన ఆత్మకూరు మండల ప్రజానీకానికి, సహచర జడ్పీటీసీలకు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల పాలనలో సిబ్బంది సమస్యల పరిష్కారానికి, జిల్లా సమగ్రాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఉద్యోగులకు కారుణ్య నియామకాలు, పదోన్నతులు: ల్లా పరిషత్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశామని ఆమె తెలిపారు. కారుణ్య నియామకాలు: మొత్తం 180 మందికి ఉద్యోగాలు కల్పించి ఆయా కుటుంబాలకు అండగా నిలిచారు (జూనియర్ అసిస్టెంట్లు -- 67, టైపిస్టులు -- 43, ఆఫీస్ సబార్డినేట్లు -- 70). పదోన్నతులు (Promotions): 301 మంది ఉద్యోగులకు గౌరవప్రదంగా ప్రమోషన్లు కల్పించారు (AO qT+&ę MPDO -- 32, సీనియర్ అసిస్టెంట్ నుండి ణఎ.ఫీణూ -- 48, సీనియర్ అసిస్టెంట్ నుండి ూూ -- 42, జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ -- 112, రికార్డ్/ల్యాబ్ అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్ -- 12, ఆఫీస్ సబార్డినేట్ నుండి డ్రైవర్ -- 2, ఆఫీస్ సబార్డినేట్ నుండి రికార్డ్/ల్యాబ్ అసిస్టెంట్ -- 53). రూ. 129.53 కోట్ల జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి పనులు: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర ప్రగతి కోసం సాధారణ నిధులు (రూ. 24.12 కోట్లు), 15వ ఆర్థిక సంఘం నిధులు (రూ. 105.41 కోట్లు) కలిపి మొత్తం రూ. 129.53 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు: రోడ్ల నిర్మాణం, మరమ్మతులు: రూ. 39.19 కోట్లు తాగునీటి సౌకర్యాలు: రూ. 64.64 కోట్లు సీసీ డ్రైన్లు: రూ. 11.18 కోట్లు కల్వర్టుల నిర్మాణం: రూ. 5.79 కోట్లు అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి: రూ. 59 లక్షలు ఇతర అభివృద్ధి పనులు: రూ. 7.58 కోట్లు పదవి అనేది ప్రజలకు సేవ చేయడానికి దక్కిన బాధ్యత మాత్రమేనని, పదవీ కాలం ముగిసినప్పటికీ భవిష్యత్తులోనూ ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని బోయ గిరిజమ్మ స్పష్టం చేశారు. జిల్లా ప్రథమ పౌరురాలిగా సేవ చేసే భాగ్యం దక్కినందుకు గర్విస్తున్నానని, సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు మరియు జిల్లా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్..

-జిల్లాలో ఇరిగేషన్, వ్యవసాయం, తాగునీరు, పంటల సంరక్షణపై సాధించిన పురోగతి,

చేపడుతున్న చర్యలను సీఎంకు వివరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 24



అమరావతి నుంచి గురువారం రాత్రి ఎల్.నినో పరిస్థితులు, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఇరిగేషన్, వ్యవసాయం, తాగునీరు మరియు పంటల సంరక్షణపై సాధించిన పురోగతి మరియు చేపడుతున్న చర్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి వివరించారు. జిల్లాలో ప్రస్తుతం -27 శాతం వర్షపాతం లోటు ఉన్నప్పటికీ, గత 3-4 రోజులుగా గణనీయమైన వర్షపాతం నమోదైందని, గత 3 రోజుల క్రితం 43 మి.మీ, ఆ తర్వాత 7.9 మి.మీ మరియు 17.3 మి.మీ వర్షపాతం నమోదవ్వడం ద్వారా గత 45 రోజుల నిరీక్షణకు ఉపశమనం లభించిందన్నారు. జిల్లాలో రెండు ప్రధాన రిజర్వాయర్లు సుమారు 5 టీఎంసీల సామర్థ్యం కలిగి ఉన్నాయని, వీటిని హెచ్ఎల్సి నీటితో భర్తీ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా లక్ష్యంగా పెట్టుకున్న 4.71 లక్షల హెక్టార్లలో ఇప్పటివరకు 3.4 లక్షల హెక్టార్లలో (73%) విత్తనాలు పూర్తి అయ్యాయని, వర్షాల రాకతో రాబోయే 10-15 రోజుల్లో విత్తనాల ప్రక్రియ మరింత వేగవంతం కానుందన్నారు. ఫీవీణా మరియు పెల్లటైజేషన్ కింద 1.8 లక్షల ఎకరాల లక్ష్యానికి గానూ, దాదాపు 2.4 లక్షల ఎకరాల్లో (60,000 ఎకరాలు అదనంగా) పూర్తి చేశామని, ఇటీవల =ఎూూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) విజయ్ కుమార్ పర్యటించి రైతులకు మరింత విస్తృతంగా లబ్ధి చేకూరేలా తగిన మార్గదర్శకాలు ఇచ్చారన్నారు. శ్రీసత్యసాయి తాగునీటి బోర్డు వథకాలు నిరంతరాయంగా సాగుతున్నాయని, శ్రీరామరెడ్డి స్కీమ్‌కు సంబంధించిన కార్మికులు గత 2 రోజులుగా సమ్మెలో ఉన్నారని, డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రశాంతమైన నిర్వహణ కోసం అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఆమోదం పొందేందుకు కమిషనర్ పీఆర్, మంత్రి దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. తాగునీటి పథకాలన్నీ ఫూదీ=, అనుసంధాన కాలువలపై ఆధారపడి ఉన్నందున తాగునీటికి ఎలాంటి కొరత లేదన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ మరియు హెచ్ఎల్సీ పరిధిలోని దాదాపు 70 చెరువులను 1 టీఎంసీ నీటితో నింపగలిగితే, సుమారు 13,000 హెక్టార్ల పరిధిలోని ఉద్యానవన వంటలకు ఎమర్జెన్సీ పరిస్థితుల్లో నీటి రవాణా ద్వారా రక్షణ కల్పించవచ్చని తెలిపారు.

CII PARTNERSHIP SUMMIT - 2026కు అన్ని విధాలా సన్నద్ధం కావాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం సాయంత్రం ఇన్వెస్ట్మెంట్ పైప్ లైన్, పార్టనర్ షిప్ సమ్మిట్ – 2026 సన్నద్ధత, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస యాదవ్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో వచ్చే అక్టోబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (AP EDB) ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న CII (CONFEDARATION INDIAN INDUSTRY) PARTNERSHIP SUMMIT - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అన్ని విధాలా సన్నద్ధం కావాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఫూూ=చీజు=ూూస్రూ ూూఖవీవీ× – 2026 రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అవసరమైన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నగరంలోని జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, జేఎన్టీయూ అతిథి గృహంలో, ఇతర అన్ని చోట్లా పక్కాగా ఏర్పాట్లు ఉండాలన్నారు. కార్యక్రమానికి వచ్చే డెలిగేట్ల కోసం ఏర్పాట్లు చేపట్టాలని, భోజన ఏర్పాట్లు, పోలీస్ సెక్యూరిటీ, షామియాణాలు, జర్మన్ హ్యాంగర్స్ లో ఎంఎస్ఎంఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు, తదితర అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం కోసం జిల్లాలో ఎంఎస్ఎంఈలను గుర్తించడం చేయాలని, ఆయా మేజర్ కంపెనీలకు అవగాహన కల్పించాలన్నారు. రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అవసరమైన ప్రొసీడింగ్స్ అన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో పైలాన్ ఆవిష్కరణ కోసం ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పార్టనర్ షిప్ సమ్మిట్ కోసం సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. – ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, నెడ్ క్యాప్ మేనేజర్ కిరణ్, ఏపీఐఏసీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అధికారులు, ఇంచార్జి హార్టికల్చర్ జిల్లా అధికారి ధనుంజయ్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందించాలి

-అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన

-రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్ల మధుసూదనరావు, ఉండవల్లి గాంధీ బాబులులి





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు సంపూర్ణ పోషణలో భాగంగా గుడ్లు, పాలు వంటి పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్ల మధుసూదనరావు, ఉండవల్లి గాంధీ బాబు అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జిల్లాలో రెండు రోజుల పర్యటన సందర్భంగా అనంతపురం పట్టణంలోని కృపానందనగర్-2, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ....ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు అందించే పౌష్టికాహారం పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు, స్టెంటేడ్ పిల్లలకు కూడా అంగన్వాడీ కేంద్రాలలో ఆహారం తినేలా చూడాలని, వారికి ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను వేయించి క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. బాలామృతం, గుడ్లు, పాలు, బియ్యం, కందిపప్పు, నూనె క్వాలిటీని పరిశీలించి ఇవన్నీ పిల్లలకు గర్భిణీలకు, మహిళలకు, బాలింతలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్ వాడి కేంద్రంలోని హాజరు పట్టిని ఇతర రిజిస్టర్లను పరిశీలిస్తూ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు చిన్నారులను ఆప్యాయంగా దగ్గరికి చేర్చుకుని పిల్లలతో ముచ్చటించి, వారికి ఉన్న లెర్నింగ్ స్కిల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా బేగం, సిడిపిఓ శ్రీదేవి, డి సి పి ఓ మంజునాథ్ పాల్గొన్నారు

బీజేపీ లీగల్ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన శివకుమార్ స్వామి

-ఎంఏ, గోల్డ్ మెడలిస్ట్, ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం విద్యార్హతలతో

న్యాయరంగంలో ప్రత్యేక గుర్తింపు

కదిలించే వార్త, శ్రీ సత్యసాయి జిల్లా : సెప్టెంబర్ 24,

మడకశిర మండలం చందకచర్ల గ్రామానికి చెందిన మహేశ్వరమ్మ శివకుమార్ స్వామికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో ప్రతిష్టాత్మకమైన బాధ్యత లభించింది. అనంతపురం పట్టణ బీజేపీ లీగల్ సెల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. గ్రామీణ ప్రాంతం నుంచి తన ప్రతిభ, విద్యార్హతలు, న్యాయ పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్న శివకుమార్ స్వామి కు పార్టీ నాయకత్వం కీలక బాధ్యత అప్పగించడం పట్ల వలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైల దేవస్థానం రిటైర్డ్ సహాయ కార్యనిర్వహణ అధికారి సదానందం గారి ప్రథమ కుమారుడైన శివకుమార్ ఎం ఎ గోల్డ్ మెడలిస్ట్, ఎల్.ఎల్.బి ఎల్ ఎల్ ఎం విద్యార్హతలు కలిగి ఉన్నారు. విద్యారంగంలో ప్రతిభను కనబరచడంతో పాటు న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయనకు బీజేపీ లీగల్ సెల్‌లో కీలక బాధ్యత లభించడం విశేషంగా నిలిచింది. బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వం శివకుమార్ స్వామి ను అనంతపురం పట్టణ లీగల్ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు శ్రీ హంపాపురం ఆదినారాయణ, ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు కొనుగుండ్ల రాజేష్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు హంపాపురం ఆదినారాయణతో పాటు పార్టీ పెద్దలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను ఒక పదవిగా కాకుండా ప్రజాసేవకు, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి లభించిన ఒక అవకాశంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. తన బాధ్యతలను నిబద్ధతతో, పారదర్శకతతో నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

-న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

లీగల్ సెల్ ద్వారా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటిని సంబంధిత పార్టీ నాయకత్వం అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని శివకుమార్ స్వామి పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై అవగాహన, రాజ్యాంగ విలువలు, చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కూడా తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ లీగల్ సెల్ కార్యకలాపాలను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. అభినందనల వెల్లువ.శివకుమార్ స్వామి కు అనంతపురం పట్టణ బీజేపీ లీగల్ సెల్ అధ్యక్ష బాధ్యతలు దక్కడంతో పలువురు పార్టీ నాయకులు, లీగల్ సెల్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. విద్యా ప్రతిభతో పాటు న్యాయ పరిజ్ఞానం కలిగిన శివకుమార్ స్వామి కు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల అభినందనలు తెలిపారు. చందకచర్ల వంటి గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి అనంతపురం పట్టణ స్థాయిలో పార్టీకి కీలక బాధ్యతను చేపట్టడం గ్రామానికి



గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. నూతన బాధ్యతలో శివకుమార్ విజయవంతంగా రాణించి పార్టీకి, న్యాయవాదులకు, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను ప్రోత్సాహించాలి

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 72వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు అందజేసేలా చూడాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి పార్కులలో అభివృద్ధి వసులను చేవట్టాలన్నారు. జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో పెట్టుబడి రాయితీ కింద 11 యూనిట్లకుగాను 77 లక్షల 77 వేల 807 రూపాయలు సబ్సిడీ మంజూరుకు, వడ్డీ రాయితీ కింద నాలుగు యూనిట్లకు 2 లక్షల 58 వేల 584 రూపాయలు మరియు విద్యుత్ శక్తి రాయితీ కింద 6 యూనిట్లకు 2 లక్షల 31 వేల 226 రూపాయల ఆమోదం తెలిపారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం ఏప్రిల్ నుండి 47 దరఖాస్తులు అందగా, సింగల్ డెస్క్ విధానం ద్వారా 24 పరిశ్రమల కు అనుమతులు మంజూరు చేయగా, 1 దరఖాస్తులు తిరస్కరించగా, పెండింగ్ లో వున్న కాలుష్య నియంత్రణ మండలి మరియు ఎపిఐఐసి, గ్రౌండ్ వాటర్, అటవీ శాఖ పరిధిలోని 22 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూర్ కింద ఈనెల 29వ తేదీన నగరంలోని అలెగ్జాండర్ హోటల్ లో వర్క్ షాప్ నిర్వహించాలని, ఈ వర్క్ షాప్ లో డిఆర్డిఏ, మెప్మా, ఏపీఐఐసి, ఎల్డిఎం, డిస్ట్రిక్ హార్టికల్చర్ ఆఫీసర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్, డిసిఐఎఫ్, ఏపీపీసీబీ, తదితర శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. పిఎం విశ్వకర్మ పథకము కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే శిక్షణ ఇప్పించాలని జిల్లా శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి అధికారిని, లబ్ధిదారులకు ఆర్థిక సాయం చేయాలని ఎల్డిఎంను ఆదేశించారు. జిల్లాలోని సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ



పెట్టిన రాంప్ కార్యక్రమములో భాగంగా నిర్వహించాల్సిన ఉద్యమ్, ఈఎసిపి, విడిపి, జెడ్ తదితర కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస యాదవ్, ఏపీఐఏసి డిజెడ్ఎం, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, ఇంచార్జి హార్టికల్చర్ జిల్లా అధికారి ధనుంజయ్, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, డీఆర్డీఏ పిడి శైలజ, మైన్స్ ఏడి ఆదినారాయణ, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, నెడ్ క్యాప్ మేనేజర్ కిరణ్, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ హమీద్ అన్సారి, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల రక్షణ మనందరి బాధ్యత



-పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

-చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ ప్రతి అధికారి తెలుసుకొని ఉండాలి

-బాల్య వివాహాలను పూర్తిగా నివారించాలి

-రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్ రావు

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

పిల్లల రక్షణ పై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని చిన్నారులపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా చూడాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్ రావులు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్ల మధుసూదన్ రావులు జిల్లాలో రెండు రోజుల పర్యటన అనంతరం వివిధ శాఖల అధికారులతో పిల్లల రక్షణ, వారి హక్కుల పై అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ..... పిల్లల పరిరక్షణ పై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని వారికి ఎటువంటి హాని కలగకుండా చూసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా సహించేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ ప్రతి స్కూల్ యాజమాన్యం మరియు అధికారులందరూ తెలుసుకొని ఉండాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ ల గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ధికారులు పాఠశాలలు విసిట్ చేసినప్పుడు అక్కడ చిన్నారులకు అవసరమైన మరుగుదొడ్లు, పరిశుభ్రత, రన్నింగ్ వాటర్, ప్లేగ్రౌండ్స్ తదితర మౌలిక వసతులు ఉండేటట్లు కళాశాల యాజమాన్యానికి తెలియజేయాలన్నారు. విద్యార్థులు ఎటువంటి సమస్యలు తెలిపిన వెంటనే ప్రభుత్వం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేందుకు సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. కొంతమంది




విద్యార్థులు పరీక్షలలో ఫెయిల్ అయినప్పుడు ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతుందని అలాంటి విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి విజయానికి తొలి మెట్టు ఓటమిగా భావించి ముందుకు వెళ్లాలన్నారు. అలా ముందుకు వెళ్ళినప్పుడే ప్రతి ఒక్కరూ అనుకున్నది సాధించవచ్చు నన్ను విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. పిల్లల హక్కుల అమలు విషయంలో వారి రక్షణ మౌలిక సదుపాయాలు పిల్లల అభివృద్ధి పై క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుంది అనే అంశాల పై రెండు రోజుల పర్యటనలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రైవేట్ పాఠశాలలు పరిశీలించడం జరిగిందన్నారు. ఇక్కడ గుర్తించిన లోపాలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. పిల్లల పైన ఎటువంటి సంఘటనలు జరిగిన కమిషన్ చాలా సీరియస్ గా తీసుకుంటుందని ముఖ్యంగా ఆడపిల్లల రక్షణ విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. మేము ప్రతి స్కూల్ విజిట్ చేసినప్పుడు అక్కడ పిల్లలకు కొన్ని స్లిప్పులు ఇచ్చి అక్కడ జరుగుతున్న సమస్యల గురించి స్లిప్పులలో రాయించుకుని వారి పేర్లు రాయకుండా వారి నుంచి ఫీడ్బ్యాక్ సేకరించడం జరిగింది ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పిల్లలకు కావలసిన రక్షణ, సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.



రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ పాఠశాలలో జరిగిన సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అధికారులు ఎన్జీవోలు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మాయిలు చదువుపై ఆసక్తి చూపాలని, తొందరపాటు నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవద్దని సూచించారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. చట్టప్రకారం 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలుర కు వివాహం చేయడం నేరమని స్పష్టం చేశారు. బాల్యవివాహాల నివారణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించాలని కమిషన్ సభ్యులు పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్యవివాహాల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. పిల్లల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, బాల్యవివాహాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా బేగం, డిసిపిఓ మంజునాథ్, సిడిపిఓలు,పోలీస్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి




-వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలి


-రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్ రావు

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

చిన్నారులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య అధికారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించింది. గురువారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన రావులు అనంతపురం పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని చిన్న



పిల్లల వార్డులను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. వసికందు మొదలుకొని ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి మానవతా దృక్పథంతో, ఆప్యాయతతో వారిని పలకరించి వైద్య చికిత్సలు చేయాలన్నారు. మన ఆసుపత్రిలో అందుబాటులో లేని వైద్యం ఉన్నట్లయితే సంబంధిత పేషెంట్ కు సీఎంఆర్ఎఫ్ ఇప్పించేందుకు రెఫర్ చేసి వారికి మెరుగైన వైద్యం అందించే ఆసుపత్రులకు పంపేందుకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వైద్యున్ని పేద ప్రజలు ఎప్పటికీ



మరిచిపోలేరన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు స్వయంగా చిన్నపిల్లల వార్డులోని పిల్లల బెడ్ దగ్గరికి వెళ్ళి మీరు ఎక్కడి నుంచి వచ్చారు, ఏ సమస్య, వైద్యం బాగా చేస్తున్నారా, అని ప్రతి ఒక్క పేషెంట్ తల్లిదండ్రులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది చిన్నారులు చాలా వీక్‌గా ఉండడంతో వారికి మంచి న్యూట్రిషన్ ఫుడ్ అందించి వైద్యం చేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ మల్లీశ్వరి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సాజిదా బేగం, ఉరవకొండ సిడిపిఓ శ్రీదేవి, డిసిపిఓ మంజునాథ్, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రెల్లిస్ స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్ల మధుసూదనరావు, ఉండవల్లి గాంధీ బాబు











అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :

అనంతపురం పట్టణంలోని ట్రెల్లిస్ స్కూల్‌ను గురువారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధు సూదనరావు, ఉండవల్లి గాంధీ బాబులు సందర్శించారు.

-ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ....

ఇటీవల ట్రెల్లిస్ స్కూల్‌లో ఓ చిన్నారిపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తీవ్రంగా పరిగణించి సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ ఘటనపై విచారణ నిమిత్తం పాఠశాలను నేరుగా సందర్శించి సమగ్ర తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో పాఠశాలలో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసిన అనంతరం కమిషన్ సభ్యులు యాజమాన్య తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణలో భాగంగా ప్రధానంగా క్రింది అంశాలను లేవనెత్తారు:

సమాచారం ఇవ్వడంలో విఫలం: దారుణమైన సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు ఎందుకు సమాచారం అందించలేదని పాఠశాల యాజమాన్యాన్ని కమిషన్ సభ్యులు నిలదీశారు. చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ లోపం: పాఠశాలలో పిల్లల రక్షణ కోసం ఎలాంటి "చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ" అమల్లో లేకపోవడాన్ని గుర్తించి, యాజమాన్య నిర్లక్ష్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భద్రతా చర్యలపై ఆదేశాలు: స్కూల్‌లో సీసీ కెమెరాల మానిటరింగ్‌ను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు 'సేఫ్ టచ్ – అన్ సేఫ్ టచ్'లపై పిల్లలకు తగిన అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థుల రక్షణకు అన్ని రకాల కఠిన చర్యలు తక్షణమే తీసుకోవాలని కమిషన్ సభ్యులు పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారు మంచి విద్యాబోధన అందిస్తున్నారా లేదా, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉన్నాయా రన్నింగ్ వాటర్ ఉందా లేదా అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో మండల విద్యాశాఖ అధికారి వెంకటస్వామి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సాజిదా బేగం, ఉరవకొండ సిడిపిఓ శ్రీదేవి పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణలపై సమగ్ర నివేదికలు సమర్పించాలి

-నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 24:



శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా చెరువుల పరిరక్షణ, ఆక్రమణల వివరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గురువారం సాయంత్రం పుట్టపర్తి కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన వాల్టా కమిటీ (WALCTA Committee) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని చెరువులు, వాటి పరిధిలో ఉన్న ఆక్రమణలపై అధికారులు సమర్పించిన నివేదికలను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు సమర్పించిన నివేదికలో సరైన సమాచారం, సమగ్ర వివరాలు లేకపోవడంపై జాయింట్ కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చెరువుల ఆక్రమణల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. చెరువులు, వాటి విస్తీర్ణం, ఆక్రమణలకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితమైన, సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి సమావేశం నాటికి జిల్లాలో ఎక్కడెక్కడ చెరువుల ఆక్రమణలు ఉన్నాయో స్పష్టమైన వివరాలతో నివేదికలు సమర్పించాలని సూచించారు. చెరువుల పరిరక్షణ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలితే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. భవిష్యత్తులో సమర్పించే నివేదికలు వాస్తవ సమాచారంతో, ఆధారాలతో కూడినవిగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రత్యక్షంగా సమావేశానికి హాజరుకాగా, ఇతర జిల్లా స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

జాబ్ మేళాలిమడకశిర నియోజకవర్గం

మడకశిర నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఆధ్వర్యంలో శ్రీ= ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహకారంతో శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిరలో SYTR ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిరుద్యోగ యువత కోసం 29-09-2026 తేదీన జాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఈ జాబ్ మేళాలో మొత్తం 10 కంపెనీలు పాల్గొంటున్నాయి. 10th, Inter, Diploma, Degree, PG అర్హత కలిగిన, 18--35 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు హాజరు కావచ్చు. అభ్యర్థులకు నెలకు ?15,000--?25,000 వరకు జీతం లభిస్తుంది. ఉద్యోగావకాశాలు Penukonda, Hindupur, Palasamudram, Ananthapur, Bangalore ప్రాంతాలలో ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కింది లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని కళాశాల ప్రిన్సివల్ శ్రీ రవికుమార్ గారు, మరియు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియజేశారు https://naipunyam.ap.gov.in/dashboard/module-drilldown?cardTypeRresume&fromPageRhome-page&keyRresume

ఆసక్తి కలిగిన అభ్యర్థులు కింది నెంబర్ ద్వారా సంప్రదించండి:91822 88465

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పాత్రికేయుల ఆరోగ్యంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ

-ఎండా.. వానా.. కష్టనష్టాలనూ లెక్కచేయకుండా ప్రజలకు సమాచారాన్ని చేరవేసే పాత్రికేయ మిత్రుల కోసం మెగా ఉచిత వైద్య శిబిరం

-సెప్టెంబర్ 26న పుట్టపర్తి సాయి ఆరామం హోటల్‌లో వైద్య శిబిరం

-- ప్రముఖ వైద్య సంస్థల నిపుణులతో సేవలు

-సమాజానికి సమాచార సేతువులైన పాత్రికేయుల కోసం అరుదైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్న మంత్రి..

-ప్రజల సమస్యలకు అక్షర రూపం ఇచ్చే పాత్రికేయుల ఆరోగ్యానికి మంత్రి సత్యకుమార్ భరోసా

-క్యాన్సర్ స్క్రీనింగ్‌కు పెద్దపీట.. ఛాతీ X-Ray, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీతో సమగ్ర పరీక్షలు

-ప్రత్యేక వైద్య నిపుణులు.. ఆధునిక వైద్య పరీక్షలు..

`ECG, 2D Echo, మామోగ్రఫీ, PAP Smear..

పాత్రికేయులకు ఉచిత వైద్య సేవలు

-హృదయం, మెదడు, మూత్రపిండాలు, జీర్ణవ్యవస్థతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్..

ధర్మవరం, కదిలించే వార్త,

సెప్టెంబర్ 23:--



ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా నిలుస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, సామాజిక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్న పాత్రికేయ మిత్రుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న పాత్రికేయ మిత్రుల కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ, సహకారం మరియు సౌజన్యంతో సెప్టెంబర్ 26వ తేదీ శనివారం ఉదయం 09 గంటలకు పుట్టపర్తిలోని సాయి ఆరామం హోటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ప్రజలకు ప్రతి విషయాన్ని చేరవేయాలనే బాధ్యతతో పాత్రికేయులు ఎండ, వాన, చలి, వగలు, రాత్రి అనే తేడా లేకుండా తమ విధుల్లో నిమగ్నమై ఉంటారని మంత్రి కార్యాలయం పేర్కొంది. సమాజంలో ఎక్కడ సమస్య ఉన్నా, ప్రజలకు ఎక్కడ ఇబ్బంది ఎదురైనా అక్కడికి చేరుకుని వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుకు తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని వివరించింది. తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని సైతం పక్కనపెట్టి వృత్తిపరమైన బాధ్యతలకు ప్రాధాన్యతనిచ్చే పాత్రికేయ మిత్రుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలనే ఉద్దేశంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ మెగా వైద్య శిబిరానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపింది. ప్రజల గొంతుకను సమాజానికి వినిపించే పాత్రికేయుల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమనే ఉద్దేశంతో శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ ఒకే వేదికపై ప్రముఖ వైద్య సంస్థల నిపుణుల సేవలు అందేలా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి కార్యాలయం వివరించింది. ఈ మెగా వైద్య శిబిరంలో బెంగళూరుకు చెందిన వైదేహి హాస్పిటల్, హైదరాబాద్‌కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఁ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, తిరుపతికి చెందిన ౫ఎ×మీ హాస్పిటల్, అనంతపురంలోని ఖ×మీ--సవీరా హాస్పిటల్ వైద్య బృందాలు పాల్గొని సేవలు అందించనున్నాయి. వైదేహి హాస్పిటల్ తరఫున ప్లాస్టిక్ సర్జరీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండనున్నారు. అవసరమైన వారికి ఆయా విభాగాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి నిపుణుల సలహాలు అందించనున్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఁ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. నిపుణులైన వైద్యుల సంప్రదింపులు, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించేందుకు ఆరోగ్య అవగాహన, కౌన్సెలింగ్‌తో పాటు మహిళలకు ౫ూూ స్మియర్ పరీక్ష, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ, సోనో మామోగ్రఫీ, మెడ అల్ట్రాసౌండ్, పొత్తికడుపు మరియు పెల్విస్ అల్ట్రాసౌండ్, డిజిటల్ ఛెస్ట్ ఎక్స్‌రే, నోటి పరీక్షలు వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. అవసరమైన పరీక్షలను వైద్యుల సూచన మేరకు నిర్వహించనున్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో వైద్య సలహాలు, అవసరమైన తదుపరి చికిత్స పొందేలా ఈ శిబిరంలో క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ముఖ్యంగా మహిళా పాత్రికేయుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలకు సంబంధించిన ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. అదేవిధంగా ఙఙ+, 2ణ ఙఎష్ట్రశీ, శ-ౣఎ, ఖశ్రీతీఁంశీబఅ౩ వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలతో పాటు వివిధ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉండనున్నాయి. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి సంబంధిత వైద్య నిపుణులు ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా తదుపరి వైద్య సలహాలు, చికిత్సకు సంబంధించిన మార్గదర్శకాలను అందించనున్నారు. ప్రజల కోసం పనిచేసే పాత్రికేయుల ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే భావనతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రత్యేక వైద్య శిబిరానికి చొరవ తీసుకున్నారని మంత్రి కార్యాలయం వివరించింది. సమాజంలోని ప్రతి వర్గానికి సంబంధించిన సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువచ్చే పాత్రికేయ మిత్రులు తమ ఆరోగ్యాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయం కోరింది. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులందరూ సెప్టెంబర్ 26న పుట్టపర్తి సాయి ఆరామం హోటల్‌లో నిర్వహించనున్న ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరై అందుబాటులో ఉన్న వైద్య సేవలు, పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయం సూచించింది.

శ్రీ సత్యసాయి జిల్లా యువతకు శుభవార్త

-రూపుదిద్దుకోనున్న బహుళ ప్రయోజన క్రీడా స్టేడియం

-పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి, కదిలించే వార్త,సెప్టెంబర్, 24:




నూతనంగా ఆవిర్భవించిన శ్రీ సత్యసాయి జిల్లాలో క్రీడాకారులకు తగిన మౌలిక సదుపాయాలు, స్టేడియం సౌకర్యాలు లేవనే విషయాన్ని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ప్రత్యేకంగా గుర్తించారు. జిల్లాలోని యువతీ యువకుల క్రీడా భవిష్యత్తును మరియు వారి ప్రతిభను ప్రోత్సహించాలనే దూరదృష్టితో, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బహుళ ప్రయోజన (మల్టీ వర్పస్) క్రీడా స్టేడియం నిర్మాణానికి 4.20 ఎకరాల విలువైన స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో కేటాయించిన స్థలంలో స్టేడియం అభివృద్ధి పనులకు పుట్టవర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతన జిల్లాలో క్రీడా ప్రాంగణం అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల క్రీడాకారులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఆధునిక వసతులతో ఈ స్టేడియాన్ని వేగవంతంగా అందుబాటులోకి తీసుకువచ్చి, జిల్లా యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. క్రీడల అభివృద్ధికి స్థలాన్ని కేటాయించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి. కిషోర్, క్రీడా శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పుట్టపర్తి ఆర్టీసీ డిపో వద్ద 'సాయి గోకులం పార్క్, ఫుడ్ కోర్ట్' ఘన ప్రారంభం





-ఆర్టీసీ డిపో వద్ద అధునాతన పార్క్, ఫుడ్ కోర్ట్‌ను లాంఛనంగా

ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి

పల్లె రఘునాథ్ రెడ్డి

-పట్టణవాసులు, సందర్శకులకు ఇక ఆహ్లాదంతో పాటు నోరూరించే

రుచులు అందుబాటులో

పుట్టపర్తి, కదిలించే వార్త,సెప్టెంబర్,24:

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ డిపో సమీపంలో నూతనంగా నిర్మించిన 'సాయి గోకులం పార్క్' మరియు 'ఫుడ్ కోర్ట్' గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వీటిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పుట్టపర్తి పట్టణ ప్రజలతో పాటు ఇక్కడికి వచ్చే యాత్రికులకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని అందించేందుకు ఈ పార్క్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చి సమయం గడిపేలా పార్క్‌లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించారని, అలాగే సందర్శకులకు నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండేలా ఫుడ్ కోర్ట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.పట్టణ సుందరీకరణ లో భాగంగా ఆర్టీసీ డిపో వద్ద ఈ ప్రాజెక్ట్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. పట్టణవాసులు, పర్యాటకులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ,మున్సిపల్ ప్రత్యేక అధికారి సువర్ణ,పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ జి. శ్రీనివాసులు,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, పుట్టపర్తి వట్టణ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710